Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 | సంచిక : 113 | ఆదివారం 2-3-2025 | పేజీలు : 12 | వెల: 5.00




2

### వైభవంగా బ్రహ్మోత్సవాలు

**యాదగిరిగుట్ట,మార్చి1(ది క్రైం న్యూస్):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారంచుట్టారు.



2

### 5 నుంచి ఇంటర్ పరీక్షలు...

**యాదగిరిగుట్ట,మార్చి1(ది క్రైం న్యూస్):** ఇదంతా హైటెక్ యుగం టెక్నాలజీ చేతిలో ఉంటే ఏదైనా చేయొచ్చు. అయితే టెక్నాలజీని మం చికి ఎంతగా వాడుతున్నారో చెడుకు కూడా అంతే సమానంగా, ఇంకో మాట చెప్పాలంటే ఓ మెట్టు ఎక్కువే వాడుతున్నారు. అయితే హైటెక్ కాపీయింగ్ అనేది ఈమధ్య మరీ పెరిగిపోయింది. పరికరాలతో కాపీయింగ్ సులువుగా చేసేస్తున్నారు. అసలు టెక్నాలజీ ఉపయోగించి ఆ కాపీయింగ్ ఎలా చేస్తున్నారో కనిపెట్టడం కూడా అంత సులువు కాదు.



2

### ఉత్తరాఖండ్ ప్రమాదంలో నలుగురు మృత్యువాత

**డెహ్రాడూన్,మార్చి1(ది క్రైం న్యూస్):** ఉత్తరాఖండ్ లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడిన క్రమంలో ప్రమాదానికి గురైన వారిలో నలుగురు మృత్యువాత పడ్డారు. మంచుచరియలు విరిగిపడ్డ కారణంగా వాటిని తొలగిస్తున్న కార్మికుల్లో 55 మంది అక్కడే చిక్కుకుపోయారు. శుక్రవారం నుంచి కొనసాగుతోన్న సహాయక చర్యల్లో భాగంగా 50 మందిని ఆర్మీ రక్షించింది.

## మల్టీప్లెక్స్‌లకు ఊరట

**హైదరాబాద్,ఫిబ్రవరి1(ది క్రైం న్యూస్):** మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.



# పదేళ్లయిన కొలిక్కిరాని పంచాయితీ

- నీటి వాటాలు తేల్చుకోవడంలో విఫలం
- ఇరు రాష్ట్రాల మధ్య కుదరని ఏకాభిప్రాయం
- శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం పోటీ

**శ్రీశైలం,మార్చి1(ది క్రైం న్యూస్):** శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొలిక్కి వచ్చేలా లేదు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు కలబడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ మొదటి వారంలో సాగర్ డ్యామ్‌పై ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య ఇరిగేషన్ అధికారులు బాహాబాహీని తిలకించారు. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నారు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. నదీ జలాల వివాదాలు.. ఏ రాష్ట్రానికీ కొత్త కాదు. ఏ నదికీ లేనివీ కావు. కావేరీ, నర్మద, మహానది, పెరియార్, మహాదాయి ఇలా వివాదాల్లో చిక్కుకున్న నదుల జాబితా చాంతాడంత. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాల నీటివాటాల గొడవ చాలా ప్రత్యేకం. రెండు రాష్ట్రాలకూ జీవనాధారమైన కృష్ణ, గోదావరి జలాల వివాదం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పెద్ద సమస్యలా మారింది. పాక్, భారత్ కన్నా తీవ్రంగా చూడడం సరికాదు. మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదిరింది. పరిష్కారం కోసం రెండుసార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ సమావేశాల్లో వాడీవేడి చర్చలు సాగాయి. నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు. ఒక శాశ్వత పరిష్కారం వారు చూపలేకపోయారు. చంద్రబాబు, రేవంత్ సన్నిహితులే అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. అంటే ఎవరి పట్టువారిదే. ఇక్కడ ప్రజలకన్నా, రాజకీయాలే పైచేయి సాధించాయి. 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి ఏపీ సర్కార్ తీసుకెళ్లింది. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు. ఇదే విషయంలో పదేళ్లు నాన్చిన బిఆర్ఎస్ నేతలు నీతులు వల్లిస్తున్నారు. వాటం తీరు మాట్లాడుతున్నారు. సిగ్గూఎగ్గూ లేకుండా పంచాయితీలో ఆజ్యం -మిగతా 2లో

### అజేయశక్తిగా
## ఎదుగుతున్న భారత్

- కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం
- ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,మార్చి1(ది క్రైం న్యూస్):** ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభమేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. భారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మిల్లెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

### ఇసుక
## అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు.ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై
## దాడి చేయడమా..?


**బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి1 (ది క్రైం న్యూస్):** ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం -మిగతా 2లో

### రేవంత్ రెడ్డివి
## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు -మిగతా 2లో

### మణిపూర్‌లో
## దారికొస్తున్న పరిస్థితులు

- -8 నుంచి రవాణాకు అనుమతులు
- -ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,మార్చి1(ది క్రైం న్యూస్):** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి...

### మణిపూర్‌లో

# దారికొస్తున్న పరిస్థితులు

రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

### ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై

# దాడి చేయడమా..?

నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మల్టీప్లెక్స్‌లకు ఊరట

ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సేకరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

## పదేళ్లయిన కొలిక్కిరాని పంచాయితీ

పోస్తున్నారు. నీటి వాటాల సమస్య పరిష్కారం కోసం ముందుగా చిత్తశుద్ధితో ఉండాలి. కెఆర్ఎంబి ముందు సామరస్యంగా మాట్లాడుకోవాలి. గత ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్ జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. కానీ.. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు దుమ్మా కొట్టారు. కెఆర్ఎంబి ఉనికినే ప్రశ్నిస్తున్న తెలంగాణ వాదన వివాదాస్పదంగా మారుతోంది. కెఆర్ఎంబి లేకుంటే ఏపీ, తెలంగాణ మధ్య సమన్వయం ఎలా అని కేంద్ర జలశక్తి శాఖ ప్రశ్నిస్తోంది. విభజన చట్టంలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ప్రతిపాదించిందే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆ కాంగ్రెస్ పార్టీ నుంచే వ్యతిరేకత రావడం ఏంటన్నది ఆలోచించాలి..ఏపీ, తెలంగాణ పరస్పరం మాట్లాడుకొని.. పట్టువిడుపులకు పోతే తప్ప ఈ గొడవ సద్దుమణిగేది కాదన్నది నిజం.ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని విభజన చట్టం ప్రతిపాదించింది. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించా లన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కేసీఆర్ మండిపడ్డారు. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు.నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు.

# రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

**-రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ**

**-అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం**

**-సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాం**

**-జిడి నెల్లూరులో సిఎం చంద్రబాబు నాయుడు**



**చిత్తూరు,మార్చి1(ది క్రైం న్యూస్):** రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అడవి పందులు పొలాల్లో పడి ధ్వంసం చేసినట్లు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ చేశారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు అనేక బాధలు పడ్డారు.. మా ప్రభుత్వం అప్పు కోసం ప్రయత్నిస్తే.. ఏపీకి రుణాలు ఇచ్చే పరిస్థితి లేదంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం.. ఈ ఏడాది రూ. 3 లక్షల కోట్ల బ్జడెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఒక వైపు అప్పులకు వడ్డీ కడుతూనే.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికునికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం పెన్షన్లను రూ. 3 వేలు చేసింది.. మేము వచ్చి రాగానే పింఛన్లను రూ. 4 వేలకు పెంచామని సీఎం అన్నారు.లబ్దిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నా నన్నారు. గత ఐదేళ్లలో లేని సంతోషం ప్రజల్లో కనపడుతోంది. నెలకు 8 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. తలసేమియా, డయాలసిస్ రోగులకు నెలకు 10 వేలు ఇస్తున్నాం. నెలకు 2800 కోట్లు, ఏడాదికి 33 వేల కోట్లు ఇస్తున్నాం. జీడీ నెల్లూరులో తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిన ఇద్దరు ఆడ పిల్లలను ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నాము. పిల్లల అమ్మమ్మకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆదేశించానని అన్నారు. చిన్న పిల్లల పేరుతో 2 లక్ష ల ఫిక్స్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వాన్ని మీ అర చేతిలోకి తెచ్చాంమని సీఎం అన్నారు. 9371 కోట్లు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నాలుగు నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు చేశామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో ఉద్యోగుల రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చామన్నారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం. పోలవరం నిర్మాణాలను వేగవంతం చేశాం. రైతులకు రాయితీతో సౌర విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం కల్పిస్తాం. కుసుం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్య ఘర్ పథకంతో ఉచితంగా కరెంట్ వచ్చే అవకాశం ఉంటుంది. సాంకేతికను ప్రజలు అలవర్చుకోవాలి. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు నేనే పెట్టాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మగవాళ్ళు తాగేసి అప్పుడప్పుడూ బాధ్యత మరచినా? మహిళలు కుటుంబ బాధ్యతను తీసుకొంటున్నారని తెలిపారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గత వైకాపా పాలనలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది. ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు‘ అని తెలిపారు.‘ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం. కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం. ప్రజలు మెచ్చుకునేలా మెరుగైన పరిపాలన అందిస్తాం అని వివరించారు. జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. అవసరమైన చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. మీ భూముల పత్రాలపై రాజముద్ర ఉండాలని కానీ.. నేతల ఫొటోలు కాదు. ’తల్లికి వందనం’ పేరుతో ఒక్కొక్కరికీ రూ.15వేలు అందజేస్తాం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అందిస్తాం. మే నెలలో ఆ నిధుల విడుదల చేస్తాం. త్వరలోనే రైతులకు, మత్స్యకారులకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేస్తాం. ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం.. లేకుంటే మాయమాటలు చెప్పను‘ అని సీఎం అన్నారు.

# త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

**-మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు**

**-తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):**త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమిషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు

**-శాంతియుత తెలంగాణలో ఒక్కసారిగా దాడులు : హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యానాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.

### నేరం జరిగిన

# వందరోజుల్లోనే శిక్ష అమలు




**-అదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది**

**-శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్‌ఐలకు మెడల్స్**

**-ఓలీస్ ఉ ద్యోగం అంటేనే బాధ్యత అన్న హోంమంత్రి అనిత**

**అనంతపురం,మార్చి1(ది క్రైం న్యూస్):** నేరం జరిగిన వంద రోజుల్లో శిక్ష అమలు చేయడమే లక్ష్యం అని హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. శనివారం అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇండోర్, అవుట్ డోర్ విభాగాల శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్సైలను మెడల్, సర్టిఫికెట్, చీఫ్ మినిస్టర్ పిస్టల్ తో మంత్రి అనిత సత్కరించారు. సివిల్ విభాగం ఫైరింగ్ లో ప్రతిభ చాటిన ఎస్సైలను సత్కరించారు. సివిల్ విభాగంలో ప్రతిభ చాటిన విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఏపీఎస్పీ విభాగాల్లోని ఇండోర్, అవుట్ డోర్,ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన ఎస్సైలను అభినందించారు. ప్రజలు, పోలీసుల భాగస్వామ్యంతో లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ప్రజల భద్రత విషయంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని చెప్పారు. 394 మంది ఎస్సైలు శిక్షణ పూర్తి చేసుకోవడం హోంశాఖకు అదనపు బలం అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొని కష్టాలను లెక్కచేయకుండా అత్యుత్తమ ప్రతిభ చాటిన అందరికీ అభినందనలు తెలిపారు. ’ మీ కుటుంబ సభ్యురాలిగా మీరు సాధించిన విజయంపట్ల గర్విస్తున్నా ’ అని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి పోలీస్ తన తోబుట్టువుతో సమానం అని అన్నారు. ఆర్మీ, పోలీస్ విభాగాలకు పంపే కుటుంబాల త్యాగం అనిర్వచనీయమని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే పోలీసులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఖాకీ చొక్కా వేసుకోవడం గర్వంతో పాటు బాధ్యత అని చెప్పారు. ప్రజలకు కష్టమొస్తే దేవుడి తర్వాత పోలీసుల దగ్గరకు వస్తారని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని సైబర్ నేరాలను అరికట్టాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారిలో 97మంది మహిళా ఎస్సైలు ఉండడం పట్ల గర్వపడుతున్నా నని అన్నారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. దాడి, వేధింపులు జరిగిన వంద రోజుల్లో శిక్షపడే వ్యవస్థను తీసుకువస్తామని వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ను నెలకొల్పుతామని మంత్రి అనిత అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో లక్ష కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు. ఏఓబీ సరిహద్దుల్లోని వేల ఎకరాల గంజాయి సాగును ప్రక్షాళన చేశామన్నారు. పోలీసుల సంక్షేమంపై ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్ కి 2 డ్రోన్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతలు ఎంతో ముఖ్యం

**-ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తున్నాం**

**-నెల్లూరులో మంత్రి నారాయణ వెల్లడి**

**నెల్లూరు,మార్చి1(ది క్రైం న్యూస్):**రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతలు ఎంతో ముఖ్యం.. దానిపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని మంత్రి నారాయణ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేస్తామని తేల్చి చెప్పారు. నెల్లూరులో వివిద శాఖల అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలపై కక్ష సాధింపుతో వ్యవహరించారు.. అందులో నేను కూడా బాధితుడినే అన్నారు. కానీ, ఇప్పుడు తప్పులు చేసిన వారిపైనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది చెప్పారు. గతంలో మాదిరిగా అర్ధరాత్రి అరెస్టులు చేయడం లేదన్నారు. కొన్ని రోజులు ఆగితే అన్నే వస్తాయి.. తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తారు.. ప్రతిపక్ష హోదా లేని వాళ్ళు మాట్లాడుతున్నారు అంటూ మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ఇక, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపొందించామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మున్సిపాలిటీలకు వివిధ రకాలుగా వచ్చే ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికే వెచ్చిస్తామన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది.. గత ప్రభుత్వ హయాంలో నిధులన్నీ సీఎఫ్ఎంఎస్ కు వెళ్ళేవి.. దీని వల్ల చిన్న పనులకు కూడా ఇబ్బంది పడ్డారు.. 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా దారి మళ్లించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ఇళ్లకూ మంచి నీటి కుళాయిని ఇస్తాం.. మూడేళ్ళలో ఈ పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించింది అని వెల్లడించారు. తమ ప్రభుత్వం దాన్ని గాడిలో పెడుతుంది.. మరో ఆరు నెలల్లో అభివృద్ధి ఊపందుకుంటుంది అని నారాయణ చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం మున్సిపల్ నిధులను గుప్పిట్లో పెట్టుకుని విడుదల చేయని కారణంగా బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖకు బ్జడెట్‌లో చూపిన రూ.13,862 కోట్లలో రూ.6 వేల కోట్లు రాజధాని ప్రాంత అభివృద్ధి సాధికార సంస్థ (సీఆర్‌డీఏ)కు కేటాయించినట్లుగా మంత్రి పేర్కొన్నారు. ’రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా దీనికి వినియోగించడం లేదు. వారిపై ఎలాంటి భారం లేదు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయి. రాజధాని నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.48 వేల కోట్ల విలువగల పనులకు టెండర్లు పిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మార్చి 10న టెండర్లు తెరుస్తాం. కరకట్టపై నాలుగు వరుసల మార్గంగా నిర్మిస్తున్నాం. త్వరలోనే దానికి టెండర్లు పిలుస్తాం అని మంత్రి వివరించారు. ’వైకాపా ప్రభుత్వం కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. పట్టణాల్లో తాగునీటి సరఫరా కోసం అమృత్ పథకంలో కేంద్రం ఇచ్చిన రూ.8,500 కోట్లను గత ప్రభుత్వం ఖర్చు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఇవ్వకపోవడమే దీనికి కారణం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు 2019 ఫిబ్రవరిలో తాగునీటి ప్రాజెక్టుల పనులకు రూ.5,350 కోట్లు మంజూరు చేస్తే ...రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా ప్రాజెక్టు నిలిచిపోయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన రూ.2,800 కోట్లనూ ఖర్చు చేయలేదు. ఇందుకు తగిన ఆర్థిక ప్రణాళిక లేకపోవడమే కారణం. ఇలాంటి అనేక సమస్యలను అధిగమిస్తూ ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నాం’ అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

’రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లుగా వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవంగా రూ.4,382 ఖర్చు చేస్తున్నాం. ఇంజినీర్ల కమిటీ సూచనల మేరకే ధరలు నిర్ణయించాం. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా ఎక్కడా వ్యవహరించలేదు. జడ్జిలు, మంత్రుల బంగ్లాల నిర్మాణానికి అన్ని వసతులతో కలిపి రూ.492.30 కోట్లు ఖర్చు చేస్తున్నాం’ అని మంత్రి వివరించారు.

## విలువల రాజకీయం పవన్ కళ్యాణ్ లక్ష్యం

### -14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ

### -పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,మార్చి1(ది క్రైం న్యూస్):** ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్రానికి భవిష్యత్ అని ప్రజలు అనుకునే విధంగా సభ నిర్వహించాలి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారు.. పవన్ వస్తున్నారంటే జనాలను తరలించాల్సిన అవసరం లేదు.. జనసేనలో చాలా మంది పదవులు కోసం ఆశిస్తున్నారు.. పదవులు కోసమే ప్రయాణం చేయకూడదు అని మంత్రి మనోహర్ సూచించారు. ఇక, జనసేన తరపున ఇంత మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలుగా ఉంటారని అనుకోలేదు అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పండగ వాతావరణంలో గర్వంగా సభ జరుపుకోవాలి.. పవన్ డిప్యూటీ సీఎం హోదాలో నిర్వహిస్తున్న సభను సక్సెస్ చేయాలి అని సూచించారు. అలాగే, అధికారం దుర్వినియోగం చేసి వ్యవస్థలను వారి స్వార్థం కోసం వాడుకున్న వాళ్ళని చట్టం శిక్షిస్తుందన్నారు. మంత్రి క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడ్డ వారు ఇచ్చిన కంప్లైంట్ పై ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది.. రాబోయే రోజుల్లో కచ్చితంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని మంత్రి మనోహర్ హెచ్చరించారు

## ఎస్ఎల్బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది సజీవసమాధి

### -భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి

### -సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి

**దోమలపెంట, మార్చి1(ది క్రైం న్యూస్):** ఎస్ఎల్బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## అమల్లోకి కొత్త వాహన చట్టం

### -తనిఖీలు మొదలు పెట్టిన పోలీసులు

**విజయవాడ,మార్చి1(ది క్రైం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శనివారం నుంచి కొత్త మోటర్ వెహికిల్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. ఇక, నూతన మోటార్ వాహన చట్టం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై విజయవాడ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గల్లీలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి.. రూల్స్ పాటించని వారికి భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఈక్రమంలోనే బెజవాడ పోలీసులకు వింత అనుభవం ఎదురైంది. ఓ వాహనదారుడు ట్రాఫిక్ సీఐ రామారావుతో వితండ వాదానికి దిగాడు. పోలీసులు తమ ఐడీ చూపించాలంటూ అతడు హల్‌చల్ చేశాడు.. నకిలీ పోలీసులు తిరుగుతున్నారంటూ నానా హంగామా సృష్టించాడు. దీంతో చివరకు తన ఐడీ కార్డు చూపించిన సీఐ రామారావు సదరు వాహనదారుడికి హెల్మెట్ లేకపోవడంతో ఫైన్ వేశాడు. అయితే, బెజవాడ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యారు. ఫేక్ పోలీసులు ఎవరూ ఉండరు.. ఐడీ కార్డు చూపించేందుకు పోలీసులు రెడీ అని తెలిపారు. అంతేకానీ, అనవసర వాగ్వాదానికి దిగొద్దు అని హెచ్చరించారు. పోలీసు యూనిఫామ్‌పై.. ఎవరూ ఏంటి అన్నది క్లియర్‌గా కనిపిస్తుంది అని పేర్కొన్నారు. పోలీసులకు వాహనదారులు అందరూ సహరించాలి అని సూచించారు. ఐడీ కార్డు చూపించేందుకు అభ్యంతరం లేదు.. కానీ, విధుల్లో ఉన్న పోలీసులతో వాగ్వాదం వద్దు అని ఏపీ పోలీస్ అధికారులు వెల్లడించారు. ఇక, ప్రస్తుతం 75 శాతం ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తున్నారని, మిగిలిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని, నిబంధనలను పాటించేలా చేస్తామని ట్రాఫిక్ అడిషనల్ ఏసీపీ ప్రసన్న తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్ పోస్ట్ ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి1(ది క్రైం న్యూస్):** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్ట్ సీఈఓ ప్రదీప్ ఫనికర్, సీఐఎస్ఎఫ్‌డీజి మొహంక్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్.. శంషాబాద్ గ్రామంలో ఉండడంతో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులు ఫిర్యాదు చేయడానికి ఇబ్బందిగా మారిందని.. జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్ పోస్ట్ ప్రారంభించినట్లు సీపీ అవినాష్ మహంతి తెలిపారు.

## బిజెపికి కులగణనపై మాట్లాడే హకకు లేదు

### -రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ళ కోసం అవకాశం ఇచ్చామని మంత్రి చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు. 18 జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి అయిందని.. సర్వేని తప్పు పట్టిన వాళ్ళు కూడా సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. నమోదు చేసుకొని వారు జనాభా లెక్కల్లో లేరు.. వాళ్లకు అడిగే హక్కు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు

### -8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు.

## పంజాగుట్ట హోటల్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** పంజాగుట్టలోని షాన్‌బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో మంటలు ఎగసి పడ్డాయి. కిచెన్‌లోని తందూరి రోటీ బట్టీలోని చిమ్మిలో ఆయిల్ పేరుకు పోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేసారు. ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలార్పారు.

# బడ్జెట్ అంచనాల్లో కోతలే తప్ప నిధులు ఏవీ

### -లబ్దిదారులు, సంక్షేమ పథకాల్లో కోతపెట్టే ప్రమాదం

### -ప్రజా ప్రాధాన్యతతో అంచనాలు మార్చాలి

### -పోలవరం నిర్వాసితులకు తక్కువ కేటాయింపు

### -సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు




**విజయవాడ,మార్చి1(ది క్రైం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమర్శించారు. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57 వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బ్జడెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. అంటే లబ్దిదారుల్లో కోత పెట్టడం, సంక్షేమ పథకాలు కుదించడం, లేదా బకాయిలు పెట్టడం వంటి చర్యలకు దిగుతారని అన్నారు. మహిళల నిధులు లేవని, యువతకు ఉపాధి లేదని అన్నారు. మొదటి సంతకం పెట్టిన డిఎస్‌సి ని మళ్లీ వాయిదా వేసిన ప్రభుత్వం వర్గీకరణను సాకుగా చూపడం సరికాదన్నారు. మొత్తం ఉద్యోగాలు ఎగ్గొంటేందుకు సాకుగా దీన్ని ఉపయోగించుకుంటున్నారని రాఘవులు ఆరోపించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బ్జడెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో పోలవరానికి ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని?. అయినా బ్జడెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు. ఐదేళ్లు వాళ్లు దోచుకున్నారు, ఇప్పుడు మేము దోచుకుంటామనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో వాటాను పెంచాలని బ్జడెట్లో ఎక్కడా కేంద్రాన్ని కోరలేదని అన్నారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు 32 శాతం వాటా ఇస్తోందని, దీన్ని 50 శాతానికి పెంచాలని అలా చేయకుండా రాష్ట్రాలను మోసం చేస్తుంటే నిధులు ఇవ్వాలని బ్జడెట్లో ప్రస్తావించకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేంద్రం 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇస్తే ఎపిలో చాలా వరకూ సమస్యలు తీరుతాయని చెప్పారు. అయినా రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నా దాని గురించి మాట్లాడకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో బ్జడెట్‌ను సవరించి నిధులు కేటాయింపులు చేయాలని రాఘవులు కోరారు. మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, గత ప్రభుత్వంలోనూ ఇదే పద్ధతి అనుసరించారని రాఘవులు అన్నారు. పి 4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, అక్కడ ఒక 'పి' ఎగిరిపోయిందని తెలిపారు. రూ.20 వేల కోట్లు వయబులిటీగ్యాప్ ఫండిరగ్ పేరుతో మరో 'పి'ని ఎత్తేశారని అన్నారు. మొత్తంగా పి4 పేరుతో ప్రభుత్వం ప్రజల బాధ్యత నుండి తప్పుకునే కార్యక్రమం చేస్తోందన్నారు. పైగా వయబులిటీ గ్యాప్ ఫండిరగ్‌కు రూ.20 వేల కోట్లు కేటాయించారని, ఇవి ఉద్దేశపూర్వకంగా పెట్టుబడిదారులకు అప్పగించడమేనని స్పష్టం చేశారు. ఇది క్రోనీ క్యాపిటలిజానికి నిదర్శనమని రాఘవులు విమర్శించారు.

# పోసానికి స్వల్ప అస్వస్థత

### కడప రిమ్స్‌కు తరలింపు




**అన్నమయ్య,మార్చి1(ది క్రైం న్యూస్):** సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి శనివారం స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఆయన అస్వస్థతకు గురవడంతో వెంటనే రాజంపేట సబ్ జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుండెనొప్పి వచ్చినట్లు జైలు అధికారులకు పోసాని కృష్ణ మురళి చెప్పారు. రాజంపేట ప్రభుత్వ ఆస్పతికి జైలు అధికారులు తరలించారు. రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పోసాని కృష్ణ మురళికి వైద్యులు చికిత్స అందించారు. పోసానిని మెరుగైన వైద్యం కోసం రాజంపేట ప్రభుత్వాస్పత్రి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా.. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో పోసాని కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న పోసాని కృష్ణ మురళి నివాసానికి వెళ్లి... నోటీసులు అందించి, అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసులను కలిసి... పోసాని కృష్ణ మురళిపై నమోదైన కేసు వివరాలను అందించారు. వైసీపీ అధికారంలోకి రాకముందు నుంచే పోసాని కృష్ణ మురళి టీడీపీ, జనసేన అగ్రనేతలపై అడ్డగోలుగా మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై శ్రుతిమించి వ్యక్తిగత విమర్శలు చేశారు. ఇక... వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయన మరింత రెచ్చిపోయారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను అసభ్యంగా తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. పోసాని వ్యాఖ్యలపై టీడీపీ, జనసేన కార్యకర్తలు అప్పట్లో ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు, విజయవాడ, నర్సారావుపేట, అన్నమయ్య, అనంతపురం, బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళిపై ఏపీవ్యాప్తంగా పదికిపైగా కేసులు నమోదయ్యాయి.

# నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు

### -వైకాపా వలలో పడితే అంతే సంగతులు

### -కార్యకర్తలకు సిఎం చంద్రబాబు హెచ్చరిక




**చిత్తూరు,మార్చి1(ది క్రైం న్యూస్):** నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు అంటూ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. పదవులు మిమ్మల్ని వెతుక్కుంటూ రావాలి అంటే మీరు ప్రజలతో ఉండాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్ గా గాని ఇన్ డైరెక్ట్ గా గాని పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అని సూచించారు. మీరు ఆ పని చేస్తే పాముకి పాలు పోసినట్టేనని అన్నారు. అలా చేసే వారి మొత్తం వివరాలను నేను తెప్పించుకుంటున్నాను అని తెలిపారు. జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న విషయం తెలిసిందే. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. మాటలు కాదు ఓట్లు తెప్పించుకున్న వాడే విజేత. నా చుట్టూ తిరుగుతూ వీరుడు సూర్యుడు అని పొగడ్తలు చేస్తే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. జీడి నెల్లూరు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారాలన్నారు. జీడి నెల్లూరు సభ్యత నమోదులో 90వ ర్యాంకు ఉంది. పేదల సేవ అనే మీటింగ్స్ 8 పెడితే 5 మీటింగులకు డుమ్మా కొట్టారు. మూడింటికి మాత్రమే ఎమ్మెల్యే అటెండ్ అయ్యారన్నారు. ఈ లెక్కల్లో నాకు ఏమీ సంబంధం ఉండదు.. చిత్రగుప్తుని లెక్కల్లాగా ఇక్కడ అన్ని రికార్డు అవుతుంటాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరి మీద ప్రజా అభిప్రాయ సేకరణ నిరంతరం కొనసాగుతూనే ఉందన్నారు. సోషల్ మీడియానే భవిష్యత్తు ఆయుధం? మనం చేస్తున్న పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడానికి ఇదే సరైన వేదిక అని స్పష్టం చేశారు. ఎక్కడ ఎన్ని పనులు పెట్టుకున్నా కార్యకర్తలను కలవడం ఒక బాధ్యతగా పెట్టుకుంటాను అని తెలిపారు. కార్యకర్తలకు గౌరవం ఇవ్వడమే కాదు అవసరమైతే కొరడా ఝులిపిస్తాను అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యకర్తలతో 45 సంవత్సరాల అనుబంధం నాది.. గత ఎన్నికల్లో నా దగ్గరి స్నేహితులను సైతం ప్రజా ఆమోదం లేదని పక్కన పెట్టాను.. సీటు ఇవ్వలేను కావాలంటే కాఫీ, టీ ఇస్తా, డిన్నర్ పెడుతా.. కానీ, పార్టీనీ త్యాగం చేయాలేను అని చెప్పారు. ఇకపై నిరంతరం పార్టీ నేతలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా నా ప్రణాళికలు ఉంటాయని సీఎం ప్రకటించారు.

## డీ లిమిటేషన్‌పై

# అమిత్‌షా ప్రకటన మోసపూరితం

**విజయవాడ,మార్చి1(ది క్రైం న్యూస్):** పార్లమెంటు సీట్ల పునర్విభజనపై అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించబోమన్న మాటలో నిజాయితీ లేదని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి అభిప్రాయం మేరకు అమోదయోగ్య ప్రక్రియ చేపట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు వారు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. జానాభా ప్రాతిపదికన విభజన చేస్తామని చెబుతున్నారని, అలా చేస్తే దేశం కోసం జనాభాను నియంత్రించి అభివఅద్ధికి దోహదపడిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దేశాన్ని పట్టించుకోకుండా జనాభాను పెంచిన రాష్ట్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చినట్లు అవుతుందని వివరించారు. దీనిపై ఇప్పటికే పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, తమిళనాడు సిఎం కూడా అదే ఆందోళన వ్యక్తం చేశారని, అంతకుముందు ఇతర ముఖ్యమంత్రులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. 'మీ సీట్లు తగ్గవు, ఇతరులకు పెరుగుతాయి' అని షా చెప్పడం పచ్చిమోసమన్నారు. పార్లమెంటు సీట్లు పెంచాలనుకుంటే నిష్పత్తి ప్రకారం పెంచొచ్చని, లేదా ఇతర పద్ధతులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించొచ్చని రాఘవులు సూచించారు. ఈ విషయంలో కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళు తోందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా వాటి వైఖరి ప్రకటించాలని, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు బిజెపికి వంతపాడుతారా ? లేదా పార్లమెంటు సీట్లు తగ్గినా ఫర్వాలేదంటారా ? ప్రజలకు చెప్పాలని అడిగారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం అందరికీ న్యాయమైన పద్ధతి అనుసరించాలని తెలిపారు. సీట్ల పెంపు సంఖ్యలో దామాషా పద్ధతి అనుసరిస్తే అన్ని రాష్ట్రాలకు మంచిదని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో ? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని రాఘవులు స్పష్టం చేశారు.

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు




**న్యూఢిల్లీ,మార్చి1(ది క్రైం న్యూస్):** దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్ల పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్ల పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

## అశాస్త్రీయ విభజన..

# కేంద్రం చోద్యం !

సంపాదకీయం

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లలో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్దితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించు కోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్‌ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికలు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ-తెలంగాణలు పంచు కోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెలరోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్‌ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్‌ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్‌ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

# వెగటు పుట్టిస్తున్న బిఆర్‌ఎస్ నేతల విమర్శలు

**-సొరంగ ప్రమాద ఘటనపైనా రాజకీయం**

**-అర్థంపర్థం లేని విమర్శలతో అభాసుపాలు**

**హైదరాబాద్,మార్చి1(ది క్రైం న్యూస్):** నోరుంది కదా అని ఏదిపడితే అది మాట్లాడరాదు. అయితే తమకు నోరుంది కదా అని కాంగ్రెస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న బిఆర్‌ఎస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తీరు దారుణం కాక మరోటికాదు. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గట్టిగా అరిచేస్తారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దామనుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు. ఎమ్మెల్యేలను అప్పనంగా పార్టీలో చేర్చుకున్న వారు ఇప్పుడు జరిగింది మాత్రం తప్పంటారు. ఎల్స్‌బిసి సొరంగంలో ప్రమాదం జరిగి 8మంది కూరుకుపోతే ప్రభుత్వానిది తప్పట. ఇంతకన్నా దారుణమైన విమర్శ మరోటి ఉండదు. అలా అయితే కొండట్టు ప్రమాదానికి, మాసాయిపేట స్కూలు బస్సు ప్రమాదానికి కెటిఆర్, హరీష్ రావులు బాధ్యత వహించాలి. ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ప్రతి చిన్నాచితకా విషయాలపై ఎదురుదాడి దిగుతున్నారు. అక్రమాలపై నిలదీస్తుంటే...వాటికి సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత ఏడాదిగా ఎదురుదాడితో బిఆర్‌ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముందు ఇలాగే అరచి గీపెట్టినా ప్రజలు ఒక్కటంటే ఒక్కసీటు గెలిపించలేదు. అందుకే ఎమ్మెల్యేను కొనుగోలు చేసారని గీపెడుతున్నారు. సుప్రీం కటులో దావా వేశారు. ఉప ఎన్నికలు తప్పవని ఊదరగొడుతున్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఆ పార్టీ ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రమాల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేకపోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్ చేసే తప్పులను ఓ రకంగా వీరుకప్పిపుచ్చుతున్నారనే చెప్పాలి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఏదిపడితే అదే విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగిస్తున్నారు. పదేళ్లతో దానికి పాతర వేసిందే బిఆర్‌ఎస్. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి కల్లబొల్ల ఇకబుర్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్‌ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్‌ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. మొత్తంగా అనేక విషయాల్లో బిఆర్‌ఎస్ ఎదురుదాడికి గురవు తోంది. పాపాలు బద్దలవుతున్నాయి. అందుకే నిజాలు మరచి సొరంగ ప్రమాదంపై ఇష్టం వచ్చినట్లుగా విమర్శలుచేస్తూ అభాసుపాలయ్యారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు.. లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి తగిన శాస్తి చేసతేనే రాజకీయాలు మలినం కావు.

# టిడిపి పాలనతోనే అభివృద్ధి సాధ్యం

**-బడ్జెట్ రూపకల్పనలో ముందుచూపు**

**-ఇక శరవేగంగా అమరావతి నిర్మాణం : కాల్వ**




**అనంతపురం, మార్చి1 (ది క్రైం న్యూస్):** టీడీపీ పాలనలోనే పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి సాధ్యమయ్యిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు అన్నారు. గత ఐదేళ్ల పాలనా పాపాలను కడిగే పనిలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్టపడుతోందన్నార. బడ్జెట్ కేటాయింపులు ఇందుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని అన్నారు. టిడిపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు. గత వైకాపా పాలనలో దోపిడీ, అధికార దుర్వినియోగం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. వైసిసి అధికారం÷-లోకి వచ్చాక ఆర్టీసీ చార్జీలు పెంచేశారన్నారు. పెట్రోలు, డీజీల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుల జీవనం భారమైందన్నారు. ఇసుక సరిగ్గా దొరక్కపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు పస్తులుండే పరిస్థితులు దాపురించాయన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు టీడీపీ పోరాడుతూనే ఉందన్నారు. జగన్ పాలనలో ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను స్వేచ్ఛగా ప్రజల వద్దకు వెళ్లే హక్కులేకుండా చేశారని అన్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఇప్పుడు జగన్ స్వేచ్ఛగా తిరిగేలా చేశారని అన్నారు. ప్రజాక్షేత్రంలోనే తమ వైఫల్యాలు, అవినీతిని, గూండాగిరిని ప్రజలకు వివరిస్తామని...తమ పాలనపై ప్రజలు విసిగెత్తారు కాబట్టే ప్రజల తరపున నిలబడుతున్న నేతలను ఇళ్లలో నిర్బంధిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాజధాని అభి వృద్ధి కోసం కిందటి బడ్జెట్లో కేటాయించిన నిధుల కంటే రెట్టింపు కేటాయించింది. రాజధానిపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని మరోమారు ప్రకటించింది. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై బడ్జెట్లో ప్రస్తావనకు కూడా నోచుకోని రాజధాని అమరావతి, కూటమి ప్రభుత్వంలో అగ్రతాంబూలం అందుకుంది. కిందటి బడ్జెట్లో రూ.3వేల కోట్లు కేటాయించగా ఈసారి అమరావతి కేపిటల్ సిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టుల కింద ఆ మొత్తాన్ని రూ.6 వేల కోట్లకు పెంచింది. ఇప్పటికే ఐకానిక్ టవర్స్‌గా ఉన్న సచివాలయ భవన సముదాయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణ పనులు జోరందుకోనున్నాయని అన్నారు. ఇప్పటికే ఆ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ తుది దశకు చేరింది. అన్నీ సకాలంలో జరిగితే మార్చి 15 నుంచి రాజధాని నిర్మాణ పనులు మరింత జోరందుకో నున్నాయి. 2014- 19ల మధ్య ప్రాధాన్యతను సంతరించుకున్న మెట్రో రైలు ప్రాజెక్టు వైసీపీ హయాంలో ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. అమరావతి నిర్మాణంలో కీలకమైన భూ సమీకరణకు నిధులు కేటాయించారు. తాజాగా రాజధాని పరిధిలోని కీలక రహదారులను జాతీయ రహదారి ఎన్‌హెచ్- 16కు అనుసంధానించే పక్రియ తెరమీదకి వచ్చింది. కరకట్ట రహదారి విస్తరణ పక్రియ కూడా కొనసాగుతోంది. అలాగే గతంలో కొన్ని గ్రామాల్లో రైతులు రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు నిరాకరించారు. ఇప్పుడు వారంతా భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఇలా భూసమీకరణ అవసరాల నిమిత్తం తాజాగా బడ్జెట్లో మరో 297.82 కోట్లు కేటాయించారని వివరించారు. ఇవన్నీకూడా కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

## పార్టీ నియమాలు పాటించనందుకు

# మల్లన్న సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

**ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి1(ది క్రైం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని పేర్కొన్నారు.

**ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్ :** టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

# భారత కోకిల సరోజినీ దేవి

మార్చి 2 సరోజినీ దేవి వర్థంతి



దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాత్రంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు. భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా.బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి.చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు.

సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు.ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హోల్డ్"లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి.1సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి.ఆమె మొదటి1905లొ కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహోరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు.1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహూకరించింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెష్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్-ఇ-హింద్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది.ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ప్రజల మనిషి శ్రీపాద రావు

**మార్చి 2...శ్రీపాద రావు జయంతి**



దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 - ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు.1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాధించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి - విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదివికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు.1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సబ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు . ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పు ను ఒప్పుకునారు.

## యువతకు స్ఫూర్తి ఆపదలో ఉన్నవారిని ఆదుకునే సేవామూర్తి పరికిపండ్ల నరహరి

**- బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా అత్యంత ప్రతిష్టాత్మకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న మన తెలుగు తేజం పరికిపండ్ల నరహరి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజు స్థానిక తభిత ఆశ్రమంలో ఆలయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇన్‌ఛార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అనంతరం చిన్నారులకి అన్నదానం చేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలోని విద్యార్థులకు 10 వేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులు, 2 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ పరికిపండ్ల నరహరి ఓ విధంగా యువతకు స్ఫూర్తి అన్నారు. ఆయన ప్రజాసేవకు అంకితమై, ఉన్నత పదవుల్లోకి ఎదిగి, సమాజానికి సేవ చేయడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు అని తెలియజేసారు. శనివారం రోజు ఆయన జన్మదినాన్ని పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకోనీ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బోడకుంటి సుభాష్, గుండబోయిన భూమయ్య నాయకులు తోట కుమార శ్వామి, ఆలయ ఫౌండేషన్ సభ్యులు బొంకూరి మధు, తీట్ల రమేష్ బాబు, వెంకటేష్, కీర్తి నాగార్జున, లంక నరేష్, దూడపాక సుకుమార్, శనిగరపు శ్రీనివాస్,రాజ్ కుమార్,వెంకటేష్, సాగర్, చిలివెరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాల్లో 94% ఉత్పత్తిని సాధించాం

**- సింగరేణి రామగుండం జీఎం బి. వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** గడిచిన నెలలో రామగుండం డివిజన్ గనులు నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో 99 శాతం సాధించగలిగామని సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య అన్నారు. శనివారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫిబ్రవరి మాసానికి నిర్దేశించిన, సాధించిన, రవాణా చేసిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలు 10,47,700 టన్నులకు గాను 10,35,179 టన్నులు 99 శాతం సాధించినట్లు జీఎం తెలిపారు. అలాగే ఓబీ (మట్టి) వెలికితీత 57,00,000 క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను, 53,49,226 క్యూబిక్ మీటర్లతో 94 శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇదే నెలలో ఓసిపి-3 ప్రాజెక్టు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు నుండి 7,39,584 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 87,80,000 టన్నులకు గాను 82,94,711 టన్నులు 94 శాతం బొగ్గు ఉత్పతి లక్ష్యాలను సాధించగలిగామని ఆయన వివరించారు. ఇక రాబోయే నెల రోజుల్లో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీఎం ఉద్యోగులను కోరారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే డివిజన్ లో ఉద్యోగుల, పరిసర ప్రభావిత గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను జీఎం వెంకటయ్య వివరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏరియా ఎస్ఓ టు జిఎం ఎం.రాముడు, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం (వర్క్ షాప్) ఎర్రన్న, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డిజిఎం (సివిల్) ధనుంజయ, డీజీఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిగ్ టీవీ ఆధ్వర్యంలో

# మెగా వైద్య శిబిరం

- కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ సౌజన్యంతో..
- ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు
- ప్రభుత్వ ఉన్నత పాఠశాల పొత్కపల్లి ఆవరణలో
- ప్రారంభించనున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు




**ఓదెల, మార్చి 1: (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కాపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిగ్ టీవీ యాజమాన్యం వారు నిర్వహించనున్నారు. కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిగ్ టీవీ పెద్దపల్లి నియోజకవర్గ రిపోర్టర్ నాగపురి తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు గారు ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారని మధ్యాహ్నం రెండు గంటల వరకు క్యాంపు ముగుస్తుందని, ప్రతిమ హాస్పిటల్ వారు అన్ని విభాగాల నుండి అనుభవజ్ఞులైన డాక్టర్లను ఈ క్యాంపుకు పంపిస్తున్నట్టు చెప్పారు. పేషెంట్లకు వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా అందించడంతో పాటు ఆపరేషన్ అవసరమైన వారిని కరీంనగర్‌కు పంపించనున్నట్లు తెలుపుతూ, సమీప గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# టాస్క్ కోర్సుల శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**• జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థుల కోసం ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని,ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ బూత్ నుంచి గెంటి వేయించిన అంతర్గాం

# ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**• కందుల సంధ్యారాణి బిజెపి రామగుండం ఇంచార్జీ**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 27 వ తేదీన అంతర్గాం జెడ్పీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరించి బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురిచేసి బూత్ ఎజెంట్లని వెళ్లగొట్టారని, శనివారం రోజు రామగుండం సీపీ కి ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. పోలింగ్ కేంద్రంలో బీజేపీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న కార్యకర్తలను ఎస్ఐ వెంకటస్వామి కాంగ్రెస్ కార్యకర్తలను సెల్ఫోన్తో అనుమతించడం జరిగిందనీ, పోలింగ్ ఆఫీసర్ వారించినా కూడా పట్టించు కోకుండా ఫోన్ బీజేపీ పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వడంతో ఫోన్లో మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బీజేపీ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. గేటు బయట ఉన్న ఎస్ఐ వెంకటస్వామి కానిస్టేబుల్ రాజేందర్ కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించి బిజేపి నాయకులను అడ్డుకున్నారన్నారు. ఎస్ఐ పూర్తి సహకారంతో కాంగ్రెస్ వారిని సెల్ఫోన్తో సహా అనుమతించి, బీజేపీ నాయకులను గేటు బయటనే నిలిపివేసి, మా పోలింగ్ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతోనే వారు పోలింగ్ కేంద్రం నుండి వెళ్లిపోయారన్నారు. నిరసన తెలుపడంతో ఏసీపీ, ఆర్డీఓ లు స్పందించి మరొక కార్యకర్తను ఏజెంట్ అనుమతించడం జరిగిందని తెలిపారు.ద ఎస్ఐ వెంకటస్వామి గతం లో బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశ్య పూర్వకంగా వేధింపులకు గురిచేయడం, కార్యకర్తలు బొట్లు పెట్టుకున్నారని, కాషాయం కండువాలు వేసుకున్నారని, పోలీస్ స్టేషన్ కి పిలిపించి గంటల తరబడి పోలీస్ స్టేషన్లోనే నిర్బంధించడం వంటి చర్యలకు పాల్పడ్డారనీ తెలియజేసారు. హనుమాన్ జయంతి, శివాజీ జయంతి ఉత్సవాల నిర్వహణ అనుమతి కోసం ఎస్ వెంకటస్వామి వద్దకు వెళితే గంజాయి తాగేవాళ్ళు అంటూ మమ్మల్ని తీవ్ర అవమానానికి గురి చేయడం జరిగిందనీ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగే సివిల్ పంచాయితీల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజాకూర్ వీరాభిమానినని చెప్పుకుంటూ కలుగజేసుకుని సెటిల్మెంట్లకు పాల్పడడం జరుగుతుందనీ, ఎవరైనా ప్రశ్నిస్తే వారిని తిరిగి బెదిరింపులకు పాల్పడుతూ పీడీ యాక్టు పెడతానుని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తానని బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నాడు అని తెలిపారు. బాధ్యతాయుతంగా పోలీస్ విధులు కాకుండా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వీరాభిమానినంటూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, ఇతర పార్టీలపై విద్వేషాలు పెంచుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలని ఉద్దేశపూర్వకంగా వేధింపులకు పాల్పడుతున్న అంతర్గం ఎస్ ఐ వేంకట స్వామి వ్యవహార శైలిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సీపీ కి వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య నాయకులు సిలివేరు అంజి,మాడ అనీల్ రెడ్డి, కందుల పోచం తదితరులు అన్నారు.

# పదవ తరగతిలో 10 జీపీఏ వస్తే ఫ్లైట్ ట్రిప్

**• విద్యార్థులను ఉత్తేజపరిచిన ప్రధాన ఉపాధ్యాయులు మల్కారాంకిషన్ రావు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** రాబోయే పదవ తరగతిలో 10 జీపీఏ గ్రేడ్ వస్తే ఉచితంగా ఫ్లైట్ ట్రిప్పు తీసుకెళ్తానని రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్కారాంకిషన్ రావు ప్రకటించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో శనివారం పదవ తరగతి విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను విద్యలో ఉత్తేజపరచడానికి తన సొంత ఖర్చులతో ఈ అవకాశాన్ని కల్పించానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం.షేక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి 10 జీపీఏ ర్యాంకుకు పోటీ పడాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని, ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూడాలని ఆయన సూచించారు. సిలబస్ పూర్తి అయిన దృష్ట్యా రివిజన్ జరుగుతుంది. ఈ సందర్భంగా ఉదయం 7:30 నుండి రాత్రి 7.30 గంటల వరకు విద్యార్థులందరినీ పాఠశాలలో చదివిపిస్తున్నామని, దీనికి తల్లిదండ్రులు సహకరించాలని ప్రధాన ఉపాధ్యాయులు మల్కా రాం కిషన్ రావు కోరారు. పదవ తరగతిలో 23 మంది విద్యార్థులు ఈనెల 21వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు పరీక్షలు వ్రాస్తారని ఆయన తెలిపారు. ప్రతి ముగ్గురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయున్ని మానిటరింగ్ కింద నియమించామని, వారు ప్రతి విద్యార్థిని ఉదయం 4.30 గంటలకు నిద్ర లేపడం, రాత్రి 9:30 గంటలకు చదువుతున్నారా! లేదా! తెలుసు కోవడం జరుగుతుందన్నారు. బంగారు భవిష్యత్తుకు ఇది తొలిమెట్టు అని, దీనికి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. విద్యార్థులు కూడా తాము చదువుతూనే, ఏమైనా విషయాలపై అవగాహన లేకపోతే అడిగి తెలుసుకోవాలని వారు సూచించారు. గత కొన్ని నెలల క్రితం పదవ తరగతి విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు రాం కిషన్ రావు తన మిత్రుల సహకారంతో రూ.45వేల విలువచేసే స్టడీ మెటీరియల్ కార్నర్ కింద అందించారు. విద్యార్థులు ఇంటి వద్ద ఉల్లాసంగా, ఉత్సాహంగా చదువుకోవడానికి ఈ మెటీరియల్ అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతారాణి, శ్రీదేవి, మంగ, స్వరూప,పీఈటీ శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మోడల్ వార్డులను తయారు చేయాలి
- నూతన మున్సిపల్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- నూతన గ్రూప్ 4 సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రతిభ చాటిన పటాన్ చేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

- పటాన్ చేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్.
- స్టూడెంట్ రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ప్రథమ స్థాయిలో ఎంపికైన పటాన్ చేరు అరబిందో డిగ్రీ కాలేజ్ విద్యార్థులు.
- విద్యార్థులకు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు కావలసిన బ్లేజర్లను అందజేసిన ఎం డి ఆర్ ఫౌండేషన్ మాదిరి పృథ్వీరాజ్.

**సంగారెడ్డి జిల్లా ( ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్" రాష్ట్రస్థాయి పోటీలకు, పటాన్చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధికంగా ఎంపికై రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించింది అని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కళాశాల నుండి మొత్తం 12 రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టులు సమర్పించగా, వాటిలో 11 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని, ఇది రాష్ట్రంలోనే అత్యధికంగా ఎంపికైన ప్రాజెక్టులుగా నిలిచాయని తెలియజేశారు. ఈ నెల 4, 5, మరియు 6 తేదీలలో, ఈ కళాశాల నుంచి



60 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు, విద్యార్థుల ఘనతను తెలుసుకున్న ఎం డి ఆర్ ఫౌండేషన్ మాదిరి పృథ్వీరాజ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అంతేకాక, రాష్ట్రస్థాయి ప్రజెంటేషన్‌కి అవసరమైన బ్లేజర్లను విద్యార్థులకు అందజేసి, వారి విజయాన్ని ప్రశంసించారు. ఈ అద్భుతమైన విజయంలో కీలక పాత్ర పోషించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అంకితభావంతో శ్రమించినందుకు ఎం డి ఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు విద్యార్థులు చాలా చురుగ్గా అని రంగాల్లో ముందుండాలని వారికి సూచనలు ఇచ్చారు అన్నివేళలా ఎం డి ఆర్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు.

# ఖని నారాయణ పాఠశాలలో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ వేడుకలు





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో శనివారం రోజు ఏజిఎం చైతన్య రావు ఆదేశాలతో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజిని అధ్యక్షతన వహించి మాట్లాడుతూ అకడమిక్ ఫెయిర్ అంటే విద్యా ఉత్సవం అని విద్యా కార్యకలాపాల ఫలితాలను కొలవడానికి, కార్యకలాపాల ఆధారిత అభ్యాసాన్ని సరిగ్గా అమలు చేసిన సంవత్సరం పొడవునా నిర్వహించే వేడుకలను అకడమిక్ ఫెయిర్స్ అంటారు అని అన్నారు. తమ విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు, ప్రతిభను ప్రదర్శించే అకడమిక్ ఫెయిర్‌ను నిర్వహించారు. శనివారం రోజున జరిగిన ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకులను ఆకర్షించింది. ఈ ఫెయిర్‌లో సైన్స్ నమూనాలు, గణిత ప్రాజెక్టులు, భాషా ప్రదర్శనలతో సహా అనేక ప్రదర్శనలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అన్ని తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ సృజనాత్మకత, క్రిటికల్ థింకింగ్, సమస్యల పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు."విద్యార్థులు చూపిన చాతుర్యం అంకితభావం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి అని పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజిని అన్నారు. అకడమిక్ ఎక్సలెన్స్ నేర్చుకోవడం, ప్రోత్సహించడం పట్ల ప్రేమను పెంపొందించడానికి ఇలాంటి సంఘటనలు చాలా అవసరం అని అన్నారు. అకడమిక్ కఠినత, పాఠ్యేతర కార్యకలాపాలు రెండింటినీ నొక్కిచెప్పి, సంపూర్ణ విద్యను అందించడంలో పాఠశాల యొక్క నిబద్ధతకు ఈ జాతర నిదర్శనం అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ ఛామ్స్ కోఆర్డినేటర్ శ్రావణి మాట్లాడుతూ పిల్లలు తరగతి గదిలో నేర్చుకున్న విద్యని ప్రాజెక్టులుగా తయారుచేసి ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో సంతోషించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజినీతో పాటుగా ఈ ఛామ్స్ కోఆర్డినేటర్ శ్రావణి, అకాడమిక్ డీన్ గర్రెపల్లి ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లు సౌభాగ్య, రమాదేవి, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఇమ్రాన్ తో పాటుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# స్వయం ఉపాధి శిక్షణ ద్వారా నిరుపేద కుటుంబాలకు మేలు

### -అమ్మ సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్) మార్చి 01:** స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు శనివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ, షాలెం మినిస్ట్రీస్, సేవా భారత్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ఫ్, ఫినైల్, సోఫెయిల్, వాసెలిన్, పెయిన్ బామ్ తయారు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు, రోజు వారీ జీవితంలో ఖర్చులు తగ్గించుకోవడానికి, చిన్న వ్యాపారం చేస్తూ ఆదాయం పెంచుకోడానికి ఈ వస్తువుల తయారీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడానికి సేవా భారత్ సంస్థ ప్రతినిధులు ప్రదీప్, యాదిద్య పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఎపిఎ జియం కొలిపాక నాగేశ్వర రావు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు ఫిబ్రవరి నెలలో నిర్దేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.12 లక్షల టన్నులు అనగా 66 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.12 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.




# ప్రజా సేవలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ డా.శరణ్య మారుతి యాదవ్ దంపతులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్య మారుతి యాదవ్ పెళ్లి రోజు సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మహిళలు అనేక రంగంలో రాణిస్తున్నారని, గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి మందులు ,ఆపరేషన్ అవసరం లేకుండా అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి వైద్యం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడమే కాకుండా, సేవ రంగంలో కూడా ఎపుడు ముందుంటారని ఇప్పటివరకు నిర్వహించిన కంటి వైద్య శిబిరాలలో ముఖ్య పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు, వీరి సేవలను గుర్తించిన తెలంగాణ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు గారు, సీతక్క గారు డాక్టర్ శరణ్య యాదవ్ ను అభినందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని , కల్వచర్ల గ్రామానికి, లయన్స్ క్లబ్‌కు మంచి పేరు తేవాలని మనస్ఫూర్తిగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆసం తిరుపతి, గాండ్ల మోహన్, తీగల శ్రీధర్, గుండ రవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాకు వెళ్లొస్తుండగా చెట్టుకు ఢీకొన్న కారు పలువురికి గాయాలు

### - గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు యూపీ మంత్రితో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** ప్రయాగ్జ్ మహాకుంభమేళాకు వెళ్లొస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. స్థానికుల వివ రాల ప్రకారం.. మంథనికి చెందిన మిరాల సాగర్, రామగిరి మండలం నాగెపల్లికి చెందిన నేరెళ్ల విజయ్, మరో ఏడుగురు గత సోమ వారం మహాకుంభమేళాకు వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి వస్తుండగా వారి వాహనం చెట్టును ఢీకొట్టింది. గాయపడిన వారిని తొలు త కౌశంబి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. మెరుగైన వైద్య కోసం ప్రయాగరాజ్ జిల్లా స్వరూప్రాణి మెడికల్ కళాశాలకు తీసుకె ళ్లి, చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల కుటుం బసభ్యులు అక్కడికి బయలుదేరి వెళ్లారు. మంథని పట్టణాని కి చెందిన మిరాల సాగర్ యాదవ్ (ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్) రామగిరి మండలానికి చెందిన నేరెళ్ల విజయ్ గౌడ్ సాగర్ యాదవ్ బంధువులైన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ఎటపల్లికి చెందిన దండిగ అశోక్ కుటుంబ సభ్యులతో ప్రయోగ రాజ్ కుంభమేళకు వెళ్లి పుణ్య స్థానం చేసి తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొనడంతో సాగర్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. వారిని వెంటనే తరలించి స్థానికులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సోదరుడు శ్రీనుబాబు గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రిటైర్ మేజర్ సంతోష్ ను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రితో మాట్లాడి గాయపడ్డ వారి దగ్గరికి రిటైర్ మేజర్ సంతోష్ ను పంపించారు. మెరుగైన చికిత్స అందించేందుకు ప్రయత్నిస్తూ ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య సమాచారం తెలుసుకుంటూ కుటుంబ సభ్యులకు మంత్రి తన సోదరుడు మనోధైర్యం కల్పిస్తున్నారు.

# భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి

**- ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-త్రీ జి.యం నరేంద్ర సుధాకరరావు**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రామగుండం-త్రీ ఏరియాకు నిర్దేశించిన 5.44 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.64 లక్షల టన్నులు అనగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 40.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.05 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 92 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.92 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఫిబ్రవరి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.74 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.93 లక్షల టన్నులు అనగా 107 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.70 లక్షల టన్నులు అనగా 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# భారతీయ సాంస్కృతిక చరిత్రను ప్రతీవిద్యార్థి తెలుసుకోవాలి

**- విశ్వహిందూ పరిషత్ జిల్లాకార్యదర్శి సత్యం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అత్యంత పురాతనమైన భారతీయ సాంస్కృతిక చరిత్రను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వైశ్య భవనులో రామాయణకావ్యంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందించిన సత్యం మాట్లాడుతూ, హిందుత్వం అంటే మతం, మతవిశ్వాసం కాదని అది ఒక జీవన విధానం అని తెలిపారు. సనాతనం అంటే అంతం లేనిదని, సృష్టి ఉన్నంతకాలం హిందూధర్మం ఉంటుందని, ఇట్టి ధర్మాన్ని కాపాడటం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టారని వివరించారు. తల్లిదండ్రులు రామాయణ, మహాభారత కథలను పిల్లలకు నేర్పించాలని, తద్వార హైందవ పరిరక్షణకు మార్గం లభిస్తుందని సత్యం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 173మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి కుమార్, నాయకులు రావికంటి మురళీ మోహన్, మాతృశక్తి జిల్లా సంయోజక్ తారాబాయి, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలలో వైభవంగా సరస్వతి పూజ మహోత్సవం



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శనివారం రోజున నారాయణ జూనియర్ కళాశాల కరీంనగర్ బ్రాంచిలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతి అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ పూజ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి కళాశాల ఏజియం ఎస్. తిరుపతి వైస్ ప్రిన్సిపాల్ లావణ్య అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న సిఐ రాంనారసింహారెడ్డి

**ధర్మపురి, మార్చి 1, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఆంగ్లో వేదిక్ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ లో శనివారం సిఐ రాంనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను ఆయన స్వయంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఉదయ్ కుమార్, బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ సంగన బాట్ల దినేష్, ప్రిన్సిపాల్ తోటశంకర్, పాఠశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

**• రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ • రామగుండం కమిషనరేట్‌కు మూడు పోలీస్ జాగిలాలు**




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్స్‌ప్లోజివ్స్ గుర్తించడంలో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు రామగుండం కమిషనరేట్‌కు వచ్చాయి. ఇందులో నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపులో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్‌ప్లోజివ్ గుర్తింపులో, ట్రాకర్ డాగ్ (టెక్సన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్‌కు వచ్చినట్లు సిపి వివరించారు. డాగ్స్, డాగ్స్ హ్యాండ్లర్స్ శనివారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో, ఎక్స్‌ప్లోజివ్స్, బాంబ్స్‌ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సిసి హరీష్ తదితరులున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**• ఆర్జీ-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు**






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** రామగుండం-త్రీ,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఈనెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రామగుండం-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు కోరారు.శనివారం సెంటినరీ కాలనీలోని సేవా భవనంలో సేవా సభ్యులతో మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక కమ్యూనిటీ హాలు నందు ఉదయం 10:00 గంటలకు వేడుకలు ప్రారంభించబడునని, వేడుకలలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని, ఈ సందర్భంగా రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో మహిళలకు నిర్వహించినటువంటి వివిధ ఆటల పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేయబడునని అన్నారు. కావున సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం గుర్రం శ్రీహరి, కోఆర్డినేటింగ్ అధికారి పి.రాజేశం, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కె.సుధాకర్, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఎన్.పి.ఏ ను 1% లోపు తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు
- వి-హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు 100 మహిళలను ఎంపిక చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు
- డి.ఆర్.డి.ఏ, సే సిబ్బంది పని తీరు పై సంబంధిత డి.పి.ఎం.లు, లు, ఏపీ.ఎంలతో

**రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగు పరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ , డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు . ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్నా అభివృద్ధి చేయనోళ్లు చరిత్రీ హీనులే

- సీఎంకు సలహాలు ఇవ్వడంతోనే సరిపెట్టుకోవద్దు - అన్ని వనరులున్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి
- ఏడాదిలో పూర్తి చేస్తామన్న చిన్న కాళేశ్వరంపై మాట నిలబెట్టుకోండి - అభివృద్ధి చేసే బృహత్తర అవకాశాన్ని వదులు కోవద్దు
- కాళేశ్వర ప్రాజెక్టు మరమ్మతుల బాధ్యత మీరే తీసుకోవాలి - మంత్రికి బహిరంగ లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** అభివృద్ధి చేసే అవకాశం వచ్చినా ఆ దిశగా అడుగులు ముందుకు వేయకపోతే చరిత్ర హీనులుగానే మిగిలిపోతారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హితవు పలికారు. మంథని నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటికే ఒకసారి మంథని ఎమ్మెల్యేకు లేఖ పంపిన ఆయన తాజాగా మరో బహిరంగలేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బహిరంగ లేఖ వివరాలను వెల్లడించారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్ష నాయకునిగా, మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని ప్రజల తరుపున ఎమ్మెల్యే బాధ్యతలు గుర్తు చేస్తూ బహిరంగ లేఖ రాస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్లయినా బడ్జెట్లో పెట్టి వనరులు తీసుకు వస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈక్రమంలో నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ ప్రతి పనికి సలహాలు ఇచ్చే మంథని ఎమ్మెల్యే, మంత్రి తన నియోజకవర్గమైన మంథని అభివృద్ధిపై ఎందుకు దృష్టిపెట్టడం లేదన్నారు. ప్రతి పనికి మంత్రి సలహానే తీసుకుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే చెప్తున్నాడని, కేవలం సీఎంకు సలహాల ఇవ్వడంతోనే సరిపెట్టుకోవద్దని, ఆ అవకాశాన్ని మంథని నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించుకోవాలనే ఆలోచన రావాలనే మంత్రికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు చెప్పారు. మంథని నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవాలంటే ముందుగా యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అలాగే నియోజకవర్గం ఆధ్యాత్మికంగా, పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి అనేక వనరులను ఉన్న ప్రాంతమని, ఈ క్రమంలో టూరిజం, పిలిగ్రిమ్, ఇండస్ట్రీ రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. 40 ఏళ్లపాటు మీ కుటుంబానికి అధికారం ఇచ్చిన మంథని ప్రజల రుణం తీర్చుకునే బృహత్తర అవకాశం వచ్చిందన్నారు. మంథని నియోజకవర్గంలో నిర్మించిన బృహత్తర ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్రలను మానుకుని తక్షణం మరమ్మత్తులు జరిపి వినియోగంలోకి తీసుకువచ్చే పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటికే అనేక మంది ఉపాధి కోల్పోయారని, మత్స సంపద ద్వారా ఉపాధి పొందిన మత్స్యకారులు ప్రస్తుతం రోడ్డునపడ్డారని, ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకువస్తే వారికి ఉపాధి కల్పించిన వారు అవుతారని అన్నారు. అలాగే కాళేశ్వరం నుండి ధర్మపురి వరకు పిలిగ్రీమ్ కారిడార్ ఏర్పాటు చేయాలని, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనేక ఏండ్లుగా పేరు ప్రఖ్యాతులు గడించిన రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. సింగరేణి మిగులు భూముల్లో అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. మంథనికి మెడికల్ కళాశాల తెస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ఈ బడ్జెట్లోనే నిధులు తేవాలన్నారు. మంత్రిగా మొదటిసారి అమెరికాకు వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐలతో సమావేశమై వారినే తప్పుపట్టారే కానీ మీరు పుట్టిన గడ్డకు ఏం చేశారో ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. పుట్టిన గడ్డకు ఏదో ఒక మేలు చేయాలని కోరిన మీరు వారికి ఆదర్శంగా నిలిచేలా మీ కుటుంబ సభ్యులకు ఉన్న ఐటీ కంపెనీల బ్రాంచ్‌లను మంథనిలో రెండు, కాటారంలో రెండు ఏర్పాటు చేయించి యువతకు విస్తృత ఉపాది అవకాశాలు కల్పించి మరింత మంది మంథనిలో ఐటీ పరిశ్రమలు పెట్టడానికి దారి చూపించాలన్నారు. ఏడాదిలో చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగానే తక్షణమే చిన్న కాళేశ్వరం పూర్తి చేయడంతో పాటు పోతారం లిఫ్టుకు ఈ బడ్జెట్లో నిధులు మంజూరు చేయించి రైతులకు సాగునీటి కొరతను తీర్చాలని, పోతారం లిఫ్ట్‌కు గత ప్రభుత్వంలోనే అన్ని అనుమతులు వచ్చాయని కేవలం నిధులు తీసుకువస్తే సరిపోతుందన్నారు. మల్హర్ మండలం కిషన్‌రావుపల్లె నుండి భూపాలపల్లి వరకు రోడ్డు పనులకు ఆటంకంగా నిలిచిన అటవీశాఖ బకాయిలు రూ.4 కోట్లు బడ్జెట్లో అయినా పెట్టి మంజూరు చేయించి పనులను పూర్తి చేయించాలని, ఓడేడ్ బ్రిడ్జిని సందర్శించి త్వరలోనే పూర్తి చేస్తా అని చెప్పి 15 నెలలవుతున్నా తట్టెడు మట్టిత్తలేదన్నారు. మాట ఇచ్చినట్లుగానే వెంటనే ఓడేడ్ బ్రిడ్జి మిగులు పనులు పూర్తి చేసి వంతెనను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి అవకాశం మరో నలభై, యాభై ఏళ్లైనా రాదని బాహటంగానే చెబుతున్నారని, ఆ మాట మంథని ఎమ్మెల్యేకు కూడా వర్తిస్తుందనే విషయాన్నిగుర్తించి మంథని నియోజవర్గ అభవృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఏది కావాలని అడిగినా ఇస్తానని బహిరంగంగా పేర్కొన్న నేపథ్యంలో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిధులు తీసుకురావాలని, అలా చేయని పక్షంలో మంథని ప్రజలకు తీరని అన్యాయం చేసిన వారవుతారని ఆయన హెచ్చరించారు. నిధులు తీసుకువచ్చి మంథని ప్రజల అభిమానం చూరగొనాలని, తాము నిత్యం మంథని అభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించే ఆలోచన చేస్తున్నామే తప్ప తనకు పదవులు, అధికారం అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## శంకరపట్నంలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



**శంకరపట్నం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి కోడూరి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ ఎబిలిటీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడేపు నరసయ్య, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దాసారపు భద్రయ్య మాదిగ, మాజీ సర్పంచ్ కొంద్ర రాజయ్య మాదిగ, బొజ్జ రవి మాదిగ,దేవునూరి కృష్ణయ్య మాదిగ, అంతడుపుల సతీష్ మాదిగ, చల్లూరి రాజేందర్ మాదిగ, బొజ్జ చంద్రమౌళి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

- ప్రధానోపాధ్యాయులు దాసి శ్రీనివాస్




**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ సంస్థలపై అవగాహన కల్పించేందుకు పిఎంశ్రీ పథకంలో భాగంగా నుస్తులాపూర్ పాలకేంద్రము, కరీంనగర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ, జిల్లా సైన్స్ మ్యూజియంను విద్యార్థులతో కలిసి సందర్శించి ఉపాధ్యాయులు శనివారం క్షేత్ర పర్యటనను చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసి.శ్రీనివాస్ మాట్లాడుతూ పీఎం శ్రీ కార్యక్రమాలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానం పెరగడమే కాకుండా విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా విషయ సంగ్రహణ సులభమౌతుందని క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి ఇంటిని సోదా చేసిన ఇల్లంతకుంట పోలీసులు




**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేటకు చెందిన వడ్డీ వ్యాపారి గడ్డమీది వెంకటేశం ఇంటిని శనివారం ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు.ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా అధిక వడ్డీకి అప్పులు ఇస్తున్నాడన్న సమాచారంతో వెంకటేశం ఇంటిని సోదా చేయగా అతని వద్ద విలువైన ప్రామిసరీ పత్రాలు, బాండ్ పత్రాలు, అప్పులు తీసుకున్న వారి పేర్లు రాసుకున్న పుస్తకాలు లభించగా వాటిని సీజ్ చేసి వెంకటేశంపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ మండలంలో ఎవరైనా అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ సామాన్య ప్రజలను డబ్బుల విషయంలో ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం అందించాలని సంబంధిత వ్యక్తులపై కేసు నమో చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు.

## నిరుపేద యువతి వివాహానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన మద్ది సంపత్ గౌడ్ తన మొదటి కూతురు వివాహానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బుడిగే పరుశరాములు గౌడ్ 10వేలు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తిలతా గౌడ్ 10వేలు,దుద్దెనపల్లి సొసైటీ మాజీ చైర్మన్ బుడిగే కొండయ్య గౌడ్ 10వేలు,నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ 5000, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితా- దేవేందర్ రెడ్డి 5వేలు, మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్ 5వేలు మొత్తం 45వేల నగదును ఆర్థిక సాయంగా ఇవ్వగా శనివారం బుడిగె పర్శరాములు గౌడ్ ఆ కుటుంబానికి నగదును అందజేశారు.ఈ సందర్భంగా మద్ది సంపత్ గౌడ్ కుటుంబ సభ్యులు బుడిగె పర్శరాములు గౌడ్ కు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్బంగా ట్రాఫిక్ రద్దీని క్రమబద్దీకరణ



**కరీంనగర్ టౌన్, మార్చ్1(ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ సోమవారంనాడు స్థానిక కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నందు నిర్వహించనున్నారు. దీనికిగాను తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, ట్రాఫిక్ రద్దీని క్రమబద్దీకరిం చేందుకుగాను ట్రాఫిక్ పోలీసులచే జారీ చేయబడిన నియమాలను పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి సూచించారు. ఓట్ల లెక్కింపు కొరకు విచ్చేయుకౌటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు మరియు కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చే మీడియా మిత్రులు అందరికి అంబేద్కర్ స్టేడియం నందు గల గేట్ నంబర్ -1 ద్వారా మాత్రమే లోపలికి ప్రవేశించి నిర్దేశించబడిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకుని, గేట్ నంబర్ -4 ద్వారా అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలోకి అనుమతించబడునని ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది, మీడియా మిత్రులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**లక్షెట్టిపేట, మార్చి 01, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించామని మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్కల్ల రాందాస్, బైరం రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు రాందాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ భావజాలంతో పని చేయాలన్నారు. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా లింగంపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా చిత్తరి ఓసేపు, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి రవితేజ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుర్రాల హరింద్ర, కోశాధికారిగా రేగుంట సంతోష్, సంస్కృత కార్యదర్శిగా చాతరాజు, రత్నయ్య, చిప్పకుర్తి చంద్రయ్య, ముఖ్య సలహాదారులు మాలెం చిన్నయ్య, గుర్రాల శ్రీనివాస్, కళ్యాణం రవి, లింగంపల్లి బాపు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ, మండల మాజీ అధ్యక్షులు దొంత నర్సయ్య, అవునూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక అన్నదానం..



**జమ్మికుంట మార్చి 1 (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని శివాలయంలో మధ్యప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నసీరుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూనే ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సమ్మెట సదానందం నేరెళ్ల రఘుపతి మేకల గణేష్ కొండపాక అశోక్ అబ్బరవేన రాజు, కొంగల కుమార్ ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణసాగర్ సభ్యులు ఇంగిలే రామారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- టిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, (ది క్రైమ్ న్యూస్):** రోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

## నేరెళ్ల గోదాంను సందర్శించిన జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్

**ధర్మపురి, మార్చి 1, (ది క్రైమ్ న్యూస్):** రైతులకు యురియా మందు బస్తాల కొరత వలన ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ కి నేరెల్ల మున్నూరు కాపు రైతు సంఘం అధ్యక్షుడు జాజాల రమేష్ వారి దృష్టికి తీసుకెళ్ళారు. శనివారం నేరెళ్ల గ్రామంలోని గోదాం ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రైతులకు మందు బస్తాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యోరి రాజేష్, ఏఈఓ నవ్య, సహకార సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తాం

**- ఏబిసిడిల వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** మంథని పట్టణంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో మూడు దశాబ్దాల మాదిగల లో ఉండబడే 59 ఉపకులాల ఏబిసిడి ల వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల ఏబిసిడి ల వర్గీకరణ పట్ల చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో తొమ్మిది మంది ప్రాణత్యాగాలు చేశారు.వర్గీకరణను ఈ ప్రభుత్వాలు జరగనియ్యవని మనస్సు బరువెక్కి మా ప్రాణాలు బలిపెడితేనన్న ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తాయని భావించిన మరికొందరు సోదరులు పెట్రోలు పోసుకొని ఆత్మహత్యలు చేసుకోవడం జరిగినది వారి ప్రాణ త్యాగాలే ఆగస్టు ఒక్కటీ న వచ్చినటువంటి వర్గీకరణ తీర్పు అని మేము భావిస్తున్నామని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మంథని చందు అన్నారు. అంతే కాకుండా వారి ప్రాణత్యాగాలను వృధా పోనీయమని వర్గీకరణ కాకుండా మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని వారి ఆత్మల సాక్షిగా మాట ఇస్తున్నామని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్ అన్నారు . ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోట్ల రమేష్ మాదిగ, సింగారపు సుధాకర్, మంథని లింగయ్య, బూడిద తిరుపతి, నాయకులు అక్క పాక సంపత్ మాదిగ, వేల్పుల శ్రావణ్, రొడ్డ లింగయ్య, కొండపర్తి సమ్మయ్య, పొయ్యిల తిరుపతి, మంథని రాజేశం తదితరులు పాల్గొన్నారు.ం

# మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

# సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

# పవిత్ర జీవన దీప్తి... రంజాన్ స్ఫూర్తి

## - ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు



**జమ్మికుంట మార్చి 1 (ది క్రైమ్ న్యూస్):** పద్నాలుగు వందల ఏళ్ళ కిందట... భయంకర రుగ్మతలతో జనం విలవిలాడారు. ముదిరిన రోగాలకు తోడు హింస దౌర్జన్యం అన్యాయం ఆక్రమాలు, మత్తు పానీయాలు అశ్లీలం అసభ్యత పెచ్చరిల్లాయి. అలాంటి పరిస్థితుల్లో రంజాన్ మాసంలోని ఓ శుభరాత్రి వేళ ఆకస్మాత్తుగా ఆశాకిరణం మెరిసింది. పాపాంధకారాన్ని పారదోలే పవిత్ర ఖురాన్ భూజనులకు అందింది. మానవాళి జీవితాన్ని సంస్కరించి మానవత్వాన్ని పరమళింపచేసింది. అధ్యాత్మిక నైతిక ఆర్థిక. సామాజిక రుగ్మతల్ని నిర్మూలించి .. నీతి న్యాయస్థాపనకు, సమత, సౌభ్రాత్రంతో సమసమాజ స్థాపనకు ఖురాన్ తోడ్పడిందని ముస్లీం మత పెద్దలు చెప్పారు. ఇస్లాం ధర్మంలో ఈమాన్ (విశ్వాసం) నమాజ్,రోజా, జకాత్, హజ్ యాత్ర ముఖ్యమైనవి. వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయం. ఓ విధంగా చెప్పాలంటే ఈనెలంతా ముస్లీంలకు శిక్షణ కాలం వంటిది. ఖురాన్ గ్రంథం ప్రభోదించే సమానత్వం, సౌభ్రాత్రాలను ముస్లీంలు పాటిస్తారు. నమాజ్ లో పఠించే ఖురాన్ సూక్తులు దైవ అదేశాలకు అనుగుణమైన జీవితం గడిపేందుకు ఏలగైతే ఉపకరిస్తాయో రంజాన్ ఉపవాసాలు సైతం మనిషిలో మనోనిగ్రహం. సహనం, స్థైర్యం, దైవబితి, దాతృత్వం పెంపొందిస్తాయి. అందుకే నెలంతా ఉపవాసాలు పాటించాలని విస్తృతంగా దాన ధర్మాలు చేయాలని, తరావి నమాజ్ పాటించాలని సృష్టికర్త ముస్లీంలను అదేశించినట్లు పవిత్ర గ్రంథం ఖురాన్ పేర్కొంది.

**ఉపవాసం (రోజా):** ఉపవాసంమంటే సంయవనం దురుఉద్దేశాల నుంచి దుష్టవాంఛల నుంచి కాపాడుతుంది. మహ్మద్ ప్రవక్త నిర్దేశానుసారం ముస్లీంలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తారు. ఉత్తమ మానవత్వాన్ని పెంచే ఈ ఉపవాసం ప్రేమ దయారుపాల్లో బహిర్గతమవుతుంది. సాటి మనిషి వృధా భరిత జీవితాన్ని ఎలా అర్థం చేసుకోవాలో భోదిస్తుంది. మానవున్ని పరిణిత కలిగిన వ్యక్తిగా మారుస్తుంది. పరుల సుఖశాంతుల కోసం జీవించేలా చేస్తుంది. ఉపవాసం అధ్యాత్మికమైన ప్రాణవాయువు రంజాన్ మాసంలో అన్ని రోజులు నిరహార దీక్షలో ఉండి తమ ధోరణి వల్ల ఏర్పడిన సమస్యల్ని జరిగిన పాపకృత్యాల్ని తలచుకొని పశ్చాత్తాపంతో మన్నించుమని అల్లాహ్ ని ఎవరు వేడుకొంటారో వారి లక్ష్యం నేరవెరినట్లేనని ఇస్లామ్ ప్రకటిస్తుంది. ఈ ఉపవాసాన్ని అరబిక్ భాషలో "సౌమ్" అంటారు. సౌమ్ అంటే ఏదైనా ఒక వస్తువుకు దూరంగా ఉండటమని అర్థం. ఉషోదయం నుంచి సూర్యస్తమయం దాక తినడం త్రాగడం వంటి వాటికే కాక మనోవాంఛలకు దురుఅలవాట్లకు దూరంగా ఉంటారు. కనుక సౌమ్ (పవిత్ర మాసం) స్థారకమై వెలిసింది. రోజా ఉండే వారు ఉష:కాలనికి ముందే మేల్కోవాల్సి ఉంటుంది. తెల్లవారు జూమునా నాలుగైదు గంటల మద్య అన్నపానీయాలు సేవనం పూర్తి చేస్తారు. దీన్ని "సహేరి" అంటారు. ఇక సూర్యాస్తమయం కాగానే ఉపవాస దీక్ష విరమణ చేస్తారు. దీన్ని "ఇఫ్తార్" అంటారు. ఉపవాస వ్రతం పాటించే వారు ఈ మాసమంతా రోజు అయిదు వేళల నమాజ్ కాక రాత్రి అదనంగా తరావి నమాజ్ ఉంటుంది. మసీదుల్లో ముస్లీంలు తన్మయులవుతారు. ప్రతి ఇల్లు సహేరి-ఇఫ్తార్ తో కొత్త శోభతో అలరారుతుంది. అందరిలోను సేవా దృకృథం అత్మీయతా భావాలు వెలవడుతాయి. తనలోని కారుణ్య గుణం తన దాసులైన మానవుల్లోను ఉండటాన్ని చూసి అల్లాహ్ ఇష్టపడుతాడు. కరుణించేవాడైనా అల్లాహ్ పేరిట ప్రతి మంచి పని ప్రారభించాలంటుంది. ఇస్లామ్ శాంతి సహనం సామరస్యం త్యాగం ఆధ్యాత్మక ప్రధాన లక్ష్యంగా రూపుదిద్దుకుంటుంది. రంజాన్ మాసం స్వార్థానికి పరమ విరోధిగా ఉండమని బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త ఒక సారి ఇలా చెప్పారు.ఉపవాసంలో ఉండి అసత్యం పలికితే ఆ వ్యక్తి కేవలం ఆకలి దప్పులతో ఉన్నట్లు లెక్కఅల్లాహ్ దృష్టిలో అతని ఉపవాసానికి ఎలాంటి విలువ ఉండదు. ఉపవాస లక్ష్యం మనిషి ఆకలి దప్పులతో ఉంచటం కోసం కాదు అసమయంలో అల్లాహ్ పై విధేయత కనబరిచి తన పరిధిలో మరింత పవిత్రంగా ఉండటం అలవరుచుకోవడానికి ప్రభువు నిషేదించిన చెడులకు దూరంగా ఉంచటానికి రంజాన్ మాసం తరువాత కూడ అదే స్ఫూర్తిని కొనసాగించాలి. ఇది ఇస్లాం జీవన విధానంకావాలని నెల రోజుల పాటు చిత్త శుద్ధితో పాటు పరలోక ప్రతిఫల ఆపేక్షతో పచ్చినీరు కూడ తీసుకొకుండా మనోవాంఛలకు దూరంగా కఠిన ఉపవాస దీక్ష నిర్వహించిన తర్వాత వ్యక్తి మనసు శరీరం పూర్తిగా పరిశుద్ధమవుతాడు. రంజాన్ తర్వాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయో ప్రమాదం ఉండదు. తన పక్క వ్యక్తి ఆకలితో అలమటిస్తుండగా తాను మాత్రం సుఖసంతోషాలతో గడపడం సరికాదని మహ్మద్ ప్రవక్త భోదించారు.

**ఫిత్రా:** రంజాన్ నెలలో రెండు విధాలుగా దానం చేస్తారు. మొదటిది ఫిత్రా దీన్ని రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు నిరుపేదలకు చెల్లిస్తారు. ఈ దానం వల్ల పేదల పండుగ అవసరాలు తీరుతాయి. అందువల్ల వాన ఫిత్రాను పండుగ కన్నా వారం రోజుల ముందే ఇవ్వాలి. ఆపైకంతో పేదలు నూతన వస్త్రాలు కొంటారు. ఫిత్ర దానం చెల్లించినంతవరకు రంజాన్ ఉపవాసాలు ఫలప్రదం కాదని ఇస్లామ్ చెప్తుంది. ఫీత్రాకు ముస్లీయేతరులు అర్హులే. కులమతాల విచక్షణ చూపడం ధర్మం కాదంటోంది ఇస్లామ్.

**జకాత్ పేదలకు ఆర్థిక హక్కు.** రెండవ దానం జకాత్ జకాత్ అంటే అరబిక్ భాషలో పరిశుద్ధ పరచడం అభివృద్ధి పరచడం అని అర్థాలు? సంపన్నుల వద్ద నిలువ ఉన్న ధనంతో రెండున్నర శాతం ప్రతి సంవత్సరం అల్లాహ్ కానుకగా నిరుపేదలకు అందజేయాలి. సత్కార్యలకు వినియోగించాలి. ముస్లీంలు జకాత్ చెల్లింపులకు రంజాన్ ను ఎంచుకుంటారు. ఇస్లాం ధర్మశాస్త్రానుసారంగా నమాజులు,ఉపవాసం చేసినట్లే జకాత్ సైతం తప్పనిసరిగా పాటించాల్సిన విధి. ఉపవాసం శారీరక పరమైన ఆరాధన అయితే జకాత్ ఆర్థికపరమైన ఆరాధన. దానం వల్ల మానవుల్లో త్యాగం సానుభూతి సహనం పెంపొందుతాయి. ఆత్మ పరిశుద్ధమవుతుంది. ఎత్తెకాఫ్ ముస్లీం యువకులు రంజాన్ నెలలో పూర్తిగా దైవ ప్రార్ధనలో తలమునకలై మసీదుల్లోనే ఉంటారు. అన్నం నీరు అంతా అక్కడే దీనినే ఎత్తెకాఫ్ అంటారు. ఈ మాసం చివరి 10రోజుల్లో ప్రాపంచిక వ్యవహారాలతో సంబంధం లేకుండా కేవలం దైవారాధన దైవనామస్మరణాలతో మసీదుల్లో అయిన ఎత్తెకాఫ్ వేళ మసీదు నుంచి బయటికి రారు. అసలు ఇంటి విషయాలను పూర్తిగా పట్టించుకోరు. మచ్చుకు 10 రోజుల పాటు మసీదులో ఎత్తెకాఫ్ నిర్వహించాలి. దీనితో చేడును దరికి రానీయక పోవడం అత్మనిగ్రహం భక్తి వంటి మాననీయ గుణాలు అలవడుతాయి. ఫర్జ్ ముస్లీంలు తప్పకుండా పాటించాల్సిన నిబంధనలే ఫర్జ్ ఇవీ చట్టంలోని రూల్స్ వంటివన్నమాట. వీటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లంఘించకూడదు. నమాజ్ చేయడం రోజా జకాత్ పాటించడం హజ్ యాత్ర వారి తల్లిదండ్రుల్ని భార్య పిల్లలను పోషించడం రోజుకు 5 వేళల నమాజ్ చేయడం వంటివి ఫర్జ్ వీటిని ఉల్లఘించే విల్లేదు. సున్నత్ మహ్మద్ ప్రవక్త పాటించిన సంప్రదాయాన్ని నియమాలను సున్నత్ అంటారు. ఆయన పాటించిన అన్ని విషయాల్ని ఆచరించాలి. నమాజ్ కు ముందు వజు చేయడం నియమం? హదీస్‌జి మహమ్మద్ ప్రవక్త ఉపన్యాసాల సముహరమే హదిస్? ఇస్లాం ప్రకారం జీవితంలో ఏలా నడుచుకోవాలో పలుసందర్భాల్లో ఆయన తన శిష్యులకు సూచించారు వీటినే హదీస్ అంటారు?

**లైలతుల్ ఖద్ర్ (షబ్ ఎ ఖద్ర్)** రంజాన్ నెల చివరి 10 రోజుల్లో అత్యంత శుభ్రప్రదమైన రాత్రి ఒకటుంటుంది. అది 1000 మాసాల కన్న శ్రేష్టతరమైందని ఖురాన్ వివరిస్తుంది. ఈ రేయిని లైలతుల్ ఖద్ర్ అంటే మహత్వపూర్ణమైన రాత్రి అని అర్థం. ఈ రాత్రే దివ్యఖురాన్ అవతరించిందని విశ్వాసం. 1000మాసాలంటే ఒక జీవితం కాలమని భావించి 83 సంవత్సరాలు క్రమం తప్పకుండా చేసే ఆరాధన కన్నా ఈ రాత్రి చేసే ఆరాదన మహత్తరమైంది. ఈ రాత్రంతా మేలుకొని ప్రార్ధనల్లోను ధ్యానంలోను గడిపితే హృదయాల్ని అవరించిన అజ్ఞానపు అంధకారం తొలిగిపొయి అధ్యాత్మిక తేజం మనశ్శాంతి " లభిస్తాయని పుణ్యప్రాప్తి జరుగుతుందని విశ్వసిస్తారు. ఇందుకు సంబంధించిన అనేక ఉపదేశాలు ఈరాత్రి వింటారు. హృదయం ప్రశాంతమవుతుంది. నిర్మలమై పరోపకార సౌరభాన్ని వెదజల్లుగలుగుతుంది.

**రోజా విదులు..** సాధరణంగా ప్రతి విశ్వాసి రంజాన్ నెలలో రోజాతో పాటు అవయావాల రోజా పాటించాలి. దీనికి ఆరు విధాలైన విధుల్ని దృష్టిలో పెట్టుకోవాలి. 1) చూపుకు సంబంధించిన రోజా:లి చూపులు కిందికి వాల్చుకోవడం,మర్యాద కళ్ళతో మసీదున్ను చూడండి. పవిత్ర ఖురాన్ చూడండి. వీలైతే కాబా గృహ కాంతుల్ని చూడండి. సువాసన భరితమైన మక్కా నగర వీధులను దర్శించండి. అంతేకాని అల్లాహ్ నిషేధించిన వస్తువులను చూడకండి. స్త్రీలను చూడకండి. దైవభక్తిని దూరం చేసే ఏ చూపును చూడకండి. 2) నాలుక రోజా: అసభ్యకరమైన మాట నోటితో రాకూడదు. మాట్లాడేటప్పుడు సభ్యత గల మాటలే మాట్లాడాలి. ఖురాన్ పఠణం చేయండి. ఖురాన్ ను దర్శించండి. దైవనామస్మరణ చేయండి. దేవుని గొప్పతనాన్ని ప్రశంసించండి. అనవసర విషయాలు మాట్లాడకండి. తీట్లు పరోక్ష నింద చాడీలు మొదలైన వాటి జోలికి పోకండి. శరీరానికి ఏదైనా మురికి అంటితే దాన్ని కడిగేస్తే పోతుంది కాని నోటిని సప్త సముద్రాలతో కడిగినా అమురికి పోదు. 3)చేతి రోజా: చేతిని పుణ్యాకార్యం కోసం మాత్రమే ఉపయోగించాలి. మూత్ర శుద్ధి లేకుండా దివ్యఖురాన్ ను తాకరాదు. పుణ్యపురుషులతో చేతిని కలుపాలి. చేతులెత్తి దరుదే షరీఫ్ అర్పించండి. ౮4)కాళ్ళ రోజా: నడిస్తే పుణ్యకార్యలు చేసేందుకు నడవాలి. మసీద్ వైపు నడవాలి. పుణ్యాకార్యాలను ప్రోత్సాహించాలి. సహాయం చేసేందుకు నడవాలి. 5)హలాల్ సంపాదన: దీనినే దర్మ సమ్మతమైన సంపాదన అంటారు. ఇఫ్తార్ చేసే సమయంలో తీసుకోవాలి. ఎందుకంటే గొంతు వరకు నిండినా కడుపు కంటే అయిష్టమయినది అల్లాహ్ వద్ద మరేది లేదు. 6)భయం అశ: రోజా విరమించిన తర్వాత భయం అశ వంటి భావం ఏర్పాడాలి. అల్లాహ్ తమ వ్రతాన్ని అంగీకరించి తన్ను తన ప్రియదాసుల్లో చేర్చుకుంటాడన్న ఆశతో ఉండాలి. జీవితాన్ని సద్భావనలతో సహకారం సహజీవనం వంటి ఉన్నత గుణాలతో సలీకృతం చేసుకున్నప్పుడే ఇహపర సుఖాలు ప్రాప్తిస్తాయన్నది రంజాన్ సందేశం.

**ప్రత్యేక కథనం రచన: మహమ్మద్ ఎక్బాల్, దర్గా కమిటీ అధ్యక్షులు బిజిగిరి షరీఫ్, జమ్మికుంట మండలం.**
**సేకరణ ఖాజా ఖాన్ ది క్రైమ్ న్యూస్ హుజురాబాద్ డివిజన్ ప్రతినిధి.**

### రాజకీయ విలువలకు నిలువుటద్దం పదవికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు

# ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత

**- నేడు శ్రీపాదరావు 88వ జయంతి**

**- అధికారికంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 01:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. మార్చి రెండు న ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని స్టేట్ ఫంక్షన్ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మన రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, సామాజిక సేవకు అంకితమైన మహాత్ముడు కీర్తిశేషులు శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షుడిగా (స్పీకర్) సేవలందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.కేవలం రాజకీయ నేతగా మాత్రమే కాకుండా, న్యాయవాదిగా, ప్రజా ప్రతినిధిగా, రైతు సంక్షేమానికి పాటుపడిన నాయకుడిగా తనదైన ముద్ర వేశారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్గా పని చేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలు శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది. గతం సంవత్సరం నిర్వహించిన విధంగా యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం అండ్ కల్చర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా ఆదేశాలిచ్చారు. శ్రీపాద రావు 88వ జయంతి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించేలా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇది తాగితే
# ఆ సమస్యలన్నీ మటాష్



రోజూ మన డైట్‌లో అల్లం భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం మీ టీతో పాటు ఆహారం రుచిని పెంచుతుంది. అయితే మీరు ఎప్పుడైనా అల్లం నీళ్లు తాగారా? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అల్లం నీరు తాగడం సులభమైన మార్గం. ఆయుర్వేదంలో అల్లం ఔషధ గుణాలకు ప్రసిద్ధి. పురాతన వైద్యంలో అల్లం అనేక వ్యాధులను నయం చేయడానికి ఒక మూలికగా ఉపయోగించారన్న విషయం తెలిసిందే కదా..! అల్లంలో శరీరానికి అవసరమైన విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, క్రోమియం వంటి పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా



ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగితే అల్లం వల్ల కలిగే ప్రయోజనాలన్నీ శరీరానికి అందుతాయి. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం 1. బరువు తగ్గుతారు ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కొవ్వును వేగంగా కరిగించడంలో సహాయపడుతుంది. మీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఉపయోగపడుతుంది 2. షుగర్ బాధితులకు ప్రయోజనకరం: ఖాళీ కడుపుతో అల్లం నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే, రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉంటుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. 3. చర్మానికి మేలు చేస్తుంది: అల్లం నీరు శరీరంలో పేరుకుపోయిన మురికి, టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. చర్మంపై దద్దుర్లు, మొటిమలు, ముడతలు వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తాన్ని సహజంగా శుద్ధి చేయడంలో యూజ్ అవుతుంది 4. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలు దూరం : అల్లం శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అల్లం వాపును కలిగించే సూక్ష్మజీవులు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. 5. పొట్టకు మేలు చేస్తుంది: ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీని కారణంగా, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలను తొలగించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అదనంగా, అల్లం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీని వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది.

## ఇదేం చేస్తుందిలే అని చీప్‌గా చూడకండి..
### ఆ సమస్యలకు పవర్‌ఫుల్ వెపన్.. డైలీ జ్యూస్ తాగితే..



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించాలని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే దుంపల్లో బీట్‌రూట్ ఒకటి.. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాస్తవానికి బీట్ రూట్‌ను సలాడ్‌గా తీసుకుంటారు. కొందరు బీట్ రూట్ మామూలుగా తింటే.. మరికొందరు జ్యూస్ చేసుకుని తాగుతారు. బీట్‌రూట్‌లో ఐరన్, సోడియం, సెలీనియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం అనేక వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది.. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా కొవ్వు మొదలైన వాటిని తగ్గించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకే బీట్ రూట్ ను తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు. బీట్ రూట్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. బ్లడ్ ప్రెజర్ కంట్రోల్: బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో నైట్రేట్ ఉండటం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బరువు నియంత్రణ: బీట్‌రూట్ రసంలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల రోజంతా శరీరానికి శక్తి లభిస్తుంది. కాలేయానికి మేలు చేస్తుంది: బీట్‌రూట్‌లోని బీటైన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కాలేయంలో కొవ్వు ఆమ్లాలు పేరుకుపోకుండా చేస్తుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: బీట్‌రూట్‌లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కండరాలు, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది: బీట్‌రూట్ రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే శరీరంలో ప్లాస్మా నైట్రేట్ స్థాయిలను పెంచుతుంది. ఇది శరీరం స్టామినాను పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది: బీట్‌రూట్ రసంలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది క్యాన్సర్ ప్రమాదం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.



## వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..? డేంజర్ జోన్ నుంచి బయటపడాలంటే ఇలా చేయండి



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: శరీరంలో విటమిన్లు, ఖనిజాలు ఉండటం చాలా ముఖ్యం. వీటి లోపం వల్ల అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు, చాలా బలహీనత ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు ఆహారంలో దానిమ్మను చేర్చుకుంటే చాలా మంచిది.. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

## గుడ్లలో కంటే ఎక్కువ ప్రొటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..



శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రోటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..



ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

## ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..? అమేజింగ్ అంతే..

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

# వేసవిలో ప్రతి ఒక్కరూ ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** వేసవి దగ్గరపడుతున్న నేపథ్యంలో ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని ఎండతాపం, తాపదాహం, నీటి కొరత వంటి సమస్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని కోరుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనను జారీ చేశారు.రానున్న వేసవిలో ప్రతిరోజు కనీసం3-4 లీటర్ల నీరు తాగుతూ మజ్జిగ, నిమ్మరసం వంటి శరీరాన్ని చల్లబరిచే ద్రవాలు ఎక్కువగా తీసుకుంటూ నీరు ఎక్కువగా ఉండే తేలికపాటి ఆహార పదార్థాలు వెల్లుల్లి, కీర, దోసకాయ, పుచ్చకాయ, ముసంబి, సబ్బకాయ తీసుకోవాలని సూచించారు.ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 గంటల మధ్య బయటికి వెళ్లడం తగ్గించాలని ఒకవేళ వెళ్తే తలను కప్పేలా స్కార్ఫ్, గుడ్డ, కళ్ళకు కూలింగ్ గ్లాసెస్ వంటివి ఉపయోగించాలన్నారు.చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకైతే ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని, ప్రతి నీటిబిందువును ఆదా చేయడమేకాక గ్రామాల్లోని చెరువులు, కుంటలు శుభ్రంగా ఉంచుతూ నీటి నిల్వలను రక్షించాలన్నారు. చెట్లు నాటుతూ, నీటి వృధా తగ్గిస్తూ చుట్టూ ఉన్న పరిసరాలను హరితంగా ఉంచుకోవాలని ఎండ వేడిమి తట్టుకోలేక అనారోగ్య సమస్యలతో భాదపడుతుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా సమీప వైద్యులను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రకటనలో తెలిపారు.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్‌ను విధుల నుండి తొలగించాలి

## • బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



కరీంనగర్ టౌన్, మార్చ్1(ది క్రైమ్ న్యూస్): ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని , ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాల ను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమాపథకం పరిహారం అందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా భీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు. ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ, నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్‌ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ ,సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి, శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి పుట్టినరోజు వేడుక



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అనిల్ గౌడ్ అభిమానులు దరిపెల్లి వేణు కుమార్, సుదగోని సదయ్య గౌడ్ దాతలుగా శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు100మందికి వారి సహాయకులకు నాయకులు అల్పాహారాన్ని అందజేశారు. అనంతరం మన్నెంపల్లి గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పొన్నం అనీల్ గౌడ్ యువసేన నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్, ,సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం,ఇనుకొండ జితేందర్ రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు చరవాణి ద్వారా పొన్నం అనిల్‌గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు,అనీల్‌గౌడ్ అభిమానులు, గ్రామ ప్రజలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, మార్చి 01 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, తల్లిదండ్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.పాఠశాల సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలతో అందరిని మెప్పించారు. 1928 ఫిబ్రవరి 28లో సి.వి రామన్ ఎఫెక్ట్ అనే ప్రాజెక్ట్ కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయట పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండికి ఏఐటీయూసీ నాయకుల వినతి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఏఐటియుసి నాయకులు శనివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయం సింగరేణి భవన్ లో సీఎండీ ని కలిసిన నాయకులు వినతి పత్రం అందించారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాగే కాంట్రాక్టు కార్మికులందరికీ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వి. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కే.రాజకుమార్ వినతి పత్రంలో కోరారు. కాంట్రాక్టు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ ఆక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, సిక్కులు ఇవ్వాలని, గైర్హాజర్ల పేరిట కార్మికుల వద్ద నుండి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్సును కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్, ఆదివారం డ్యూటీ చేస్తే అదనపు వేతనం చెల్లించాలని, ఓపెన్ కాస్ట్‌లలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కొందరు కాంట్రాక్టర్లు టెండర్లో ఉన్న కార్మికుల కంటే అదనంగా కార్మికులను తీసుకుని, వారి వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి సేమి స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఇంకా తదితర సమస్యలను ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన సంస్థ సీఎండీ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఇక వినతి పత్రం అందించిన వారిలో ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, అధ్యక్షులు బుర్ర తిరుపతి, సహాయ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ లు ఉన్నారు.

# పెద్దమ్మతల్లి జాతరకు కాంగ్రెస్ నాయకుల నగదు విరాళం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో ఈనెల 7నుండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పెద్దమ్మతల్లి జాతరకు రావాలని కాంగ్రెస్ నాయకులు మండల మాజి ఎంపీపీ సుదగోని - శారద లక్ష్మినారాయణ గౌడ్, మాజి వైస్ ఎంపీపీ తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావును శనివారం ముదిరాజ్ సంఘ నాయకులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహణకు విరాళం ఇవ్వమని నాయకులు కోరగా శ్రీనివాస్ రావు 21వేలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎల్ గౌడ్10వేల నగదును విరాళంగా సంఘ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అద్యక్షుడు గీకురు మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్,బుర్ర వెంకటేష్ గౌడ్ బీనపల్లి శ్రీనివాస్, సిర్ర సమ్మయ్య, గీకురు రాములు, కోలకాని వేంకటి, కొలకాని సంపత్, కొలకాని సాయిలు, కొలకాని కొమురయ్య, కొలకాని సాగర్, సిర్ర రాజు, బీనపల్లి పొచమల్లు , బీనపల్లి రాజమల్లు, బీనపల్లి అనీల్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాత కోలేటి దామోదర్‌లకు పాలభిషేకం




**ఎండపల్లి, మార్చి01(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని వివేకానంద చౌరస్తా వద్ద తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఈగం లావణ్య రాజేందర్ కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటు వేయి రూపాయల నగదు అందించారు. అనంతరం రమేష్ గుప్తా మాట్లాడుతూ...గత 30సంవత్సరాల నుండి మా పేద ఆర్యవైశుల్యలను ఎవరు గుర్తించలేదనీ మా తెలంగాణ ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు కాలువ సుజాతక్క, దామోదర్ ల సహకారంతో మా పేద వైశ్యులకి హైదరాబాదులోని ఉప్పల్ బాగాయత్లో సుమారు 100కోట్ల పైన విలువచేసే 5ఎకరాల భూమిని పేద వైశ్యుల కోసం తీసుకురావడంలో వారు చేసిన కృషి అభినందనీయమని ఈ భూమిలో పేద వైశ్యులకు ఉపయోగపడే విద్యా, వైద్యం , ఉపాధి అందించే విధంగా చూడాలని అన్నారు. ఈ ల్యాండ్ విషయంలో సుజాత పేద వైశ్యుల తరఫున ముందుండి పోరాడాలని, అలాగే ఆర్య వైశ్య కార్పొరేషన్ కి నిధులు తీసుకురావాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పరిచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు మా పల్లెటూర్లలో ఆర్యవైశ్యులకు మాత్రమే కిరాణా షాపులు ఉండేవని, కానీ గత పది సంవత్సరాల నుండి ఎన్ని కులాలు ఉంటే అన్ని షాపులు ఏర్పరచడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా పేద వైశ్యులను గుర్తించి మాకు ఈ 5ఎకరాల భూమిని తీసుకొచ్చి మా పేద వైశ్యుల బాధలు తెలుసుకొని మాకు ఈ భూమి కేటాయించినందుకు మీకు ఎల్లకాలం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంసాని రమేష్ గుప్త, రాయంచు సదాశివ్, కటకం భాస్కర్, రవి కిరణ్, సంతోష్ ,సిరంగి లక్ష్మణ్ , చెట్ల మునీందర్, ముత్యం శ్రీనివాస్, కాసం చంద్రశేఖర్, ఈగం లావణ్య, రాజేందర్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్షికోత్సవ ద్వితీయ వీడ్కోలు వేడుకలు

- విద్యార్థులు మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించాలి
- పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్




**ధర్మారం, మార్చి1 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ధర్మారం ఆదర్శ పాఠశాలకు మంచి పేరు తేవాలి ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ధర్మారం మండలకేంద్రంలోనీ ఆదర్శ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ద్వితీయ సంవత్సర వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మారం ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను పాఠశాల ఆవరణలో పాఠశాల వార్షికమహొత్సవ వేడుకలు మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడుకోలు కార్యక్రమాన్ని గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు పరీక్ష సమయం లో చాలా ఒత్తిడికిగురి అవుతున్నారు, ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి మరియు ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమయంలో వాళ్ళ భవిష్యత్తూ లో తీసుకునే నిర్ణయాల వల్ల దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రావాలని అన్నారు ఇంటర్ మరియు పదవ తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ధర్మారం ఆదర్శ పాఠశాలకు మంచి పేరు మంచి స్థాయిలో నిలపాలని విద్యార్థులందరికీ మోటివేషన్ సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్,ఉపాధ్యాయులు,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..

దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇన్స్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.




## రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆర్‌సీ16ని నెక్ట్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు

అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.







# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.



# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్ఛేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. ప్రస్తుతం వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు చేస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com